


# మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

6 పేజీలు

మంగళవారం 24, సెప్టెంబరు 2024





## శ్రీవారి ఆలయంలో
# శాస్త్రోక్తంగా ముగిసిన శాంతి హెూమం





**లోక కల్యాణార్థం, సర్వ దోషాల నివారణకు శాంతి హెూమం**

**టీటీడీ ఈవో జె. శ్యామలరావు**

**భక్తులు సాయంత్రం పూజా సమయంలో క్షమా మంత్రాన్ని పఠించాలి**

తిరుమల,23సెప్టెంబర్,మనం న్యూస్: లడ్డూ ప్రసాదాలు, ఇతర నైవేద్యాల పవిత్రత, దైవత్వాన్ని పునరుద్ధరింపజేసేందుకు సోమవారం ఉదయం తిరుమల శ్రీవారి ఆలయంలోని బంగారు బావి చెంతగల యాగశాలలో వైఖానస ఆగమోక్తంగా శుద్ధి, శాంతి హెూమాలను టీటీడీ నిర్వహించింది.

శాంతి హెూమం ముగిసిన అనంతరం ఆలయం వెలుపల టీటీడీ ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి మీడియాతో మాట్లాడుతూ, శ్రీవారి ఆలయంలో ఉదయం 6 నుండి 10 గంటల వరకు రుత్వికులు వాస్తు శుద్ధి, కుంభజాల సంప్రోక్షణ నిర్వహించారన్నారు. ఈ శాంతి హెూమం ద్వారా భక్తులు లడ్డూ ప్రసాదం మరియు నైవేద్యం నాణ్యతపై తమకున్న భయాలను మరియు అపోహలను పక్కన పెట్టవచ్చు అన్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, ఆగమ సలహాదారు మోహనరంగాచార్యులు మాట్లాడుతూ, యాగశాలలో సంకల్పం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యహవచనం, వాస్తు హెూమం, కుంభప్రతిష్ట, పంచగవ్య ఆరాధన తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

పూర్ణాహుతి అనంతరం కుంభ ప్రోక్షణ నిర్వహించి విశేష నైవేద్యం కూడా సమర్పించినట్లు చెప్పారు.

ఇక నుంచి లడ్డూ ప్రసాదాలు, నైవేద్యాలకు ఎలాంటి దోషాలు ఉండవని, భక్తులు సంతోషంగా స్వీకరించవచ్చని తెలిపారు.

సాయంత్రం 6 గంటలకు శ్రీవారి భక్తులు తమ ఇంటిలో దీపారాధన చేసే సమయంలో, క్షమా మంత్రాలైన.... "ఓం నమో నారాయణాయ, ఓం నమో భగవతే వాసుదేవాయ, ఓం నమో వేంకటేశాయ" లను పఠించి శ్రీవారి అనుగ్రహం పొందగలరన్నారు.

ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, తిరుమల చిన్న జీయర్ స్వామి, జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ప్రధానార్చకులు గోవిందరాజ దీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు, ఆగమ సలహాదారులు శ్రీరామకృష్ణ దీక్షితులు, సీతారామ దీక్షితులు, వేదపారాయణదారులు, రుత్వికులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**లడ్డూ ప్రసాదంలో తప్పు చేసి ఉంటే.. నేను నా కుటుంబం సర్వ నాశనం: భూమన ప్రమాణం**










## గత ప్రభుత్వంలో పాలకులు చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం కలిగించు దేవుడా

**తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుద్దల రాజు యాదవ్**

తిరుమల, 23 సెప్టెంబర్,మనం న్యూస్: తిరుమల లడ్డూల వ్యవహారం ప్రకంపనలు దేశంలోనే కాదు ప్రపంచం మొత్తం వ్యాపించాయి. లడ్డు ప్రసాదంలో వాడిన నెయ్యిలో కల్తీ జరిగింది అనే వార్త ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ సందర్భంగా తిరుమల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుద్దల రాజు యాదవ్ ఆధ్వర్యంలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో అఖిలాండ వద్ద 501 కొబ్బరికాయలు కొట్టి కర్పూర హారతులు ఇచ్చి స్వామి వారిని గత ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోని పాలకులు చేసిన పాపాలకు జరిగిన లోపాలకు అపవిత్రత జరిగినందువల్ల తిరుమల పవిత్రతను కాపాడమని కలియుగ ప్రత్యక్ష దైవమైన వెంకటేశ్వర స్వామిని ప్రార్థించారు. అలాగే పురాతన కట్టడాలైన పార్వేట మండపం, ఆలిపిరి పాదాల మండంపం వద్ద ఉన్న మండపం, కమీషన్ల కోసం కకుర్తి పడి గోవిందరాజ స్వామి సత్రాలను కూల్చివేశారని అటువంటి వారినికూడా శ్రీవారు శిక్షించాలని శ్రీవారిని ప్రార్థించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుద్దల రాజు యాదవ్ మరియు ప్రధాన కార్యదర్శి శివ షణ్ముగం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## తిరుమల తిరుపతి దేవస్థానంలో అవినీతికి పాల్పడిన
# దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

**చేస్తూ కూటమి నేతలు సోమవారం**
**చిత్తూరు గాంధీ విగ్రహం ఎదుట సోమవారం నిరసన దీక్ష**



(చిత్తూరు,సెప్టెంబర్23మనం న్యూస్):- ఈ సందర్భంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ బిజెపి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు జనసేన జిల్లా నాయకులు యశ్వంత్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానాన్ని రాజకీయం చేస్తూ అందులో కల్తీ నెయ్యి వాడారని ఆరోపణలపై వస్తున్న వదంతులను నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.ఇందుకు బాధ్యులైన దోషులను విచారణ చేపట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఎవరు చేపట్టిన పార్టీలకతీతంగా అందరూ ముక్త కంఠం తో ఖండించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించండి

**ఎజిల్లా కలెక్టర్**





నెల్లూరు, మనం న్యూస్: జిల్లాలో స్వర్ణాంధ్ర 20 47 విజన్ పై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ప్రణాళికలు రూపొందించడానికి స్వర్ణాంధ్ర 2047 విజన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది అన్నారు. జిల్లాలో స్వర్ణాంధ్ర 20 47 విజన్ కార్యక్రమం పై ఈనెల 25వ తేదీన అన్ని పంచాయతీ లలో గ్రామసభలు నిర్వహించాలని ఆయన చెప్పారు. జిల్లాలో నిర్వహించే స్వర్ణాంధ్ర 2047విజన్ గ్రామ సభల్లో అధికారులను ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన స్వర్ణాంధ్ర 2047 విజన్ క్యు ఆర్ కోడ్ ను ప్రతి ఒక్కరు స్కాన్ చేసి దానిలో సమాచారా న్ని పొందు పరచాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు స్వర్ణాంధ్ర 2047 విజన్ కార్యక్రమం పై ఫీడ్ బ్యాక్ తీసుకొని క్యూఆర్ కోడ్ లో నమోదు చేయాలన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ స్వర్ణాంధ్ర 2047 విజన్ గోడపత్రాన్ని ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు అర్జీలు రాసుకోలేని వారికోసం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉచితంగా అర్జీలు వ్రాయటానికి ప్రత్యేక సిబ్బందిని కేటాయించడము జరిగిందన్నారు. దీనివల్ల అర్జీదారులకు ఇబ్బంది లేకుండా కలెక్టరేట్లోనే ఉచితంగా అర్జీలు రాయించు కోవడానికి అవకాశం కల్పించామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీలురీఓపెన్ కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 343 అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ , సిపిఓ ఎస్.రాజు , జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న ,జిల్లా పంచాయతీ అధికారి సుస్మితారెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో కన్నమనాయుడు , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య , డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి చందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి , తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే
# కఠిన చర్యలు తప్పవు

**సిఐ బాబి హెచ్చరిక**



నాయుడుపేట, సెప్టెంబర్ 23, మనం న్యూస్ : శీతల పానీయాలు, టీ దుకాణాలు మాటున బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ బాబి హెచ్చరించారు. సోమవారం తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలో ఓ శీతల పానీయాల దుకాణంలో అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని మద్యాన్ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయుడుపేట పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఎవరైనా శీతల పానీయాలు, టీ దుకాణాలలో మద్యం విక్రయిస్తే సమాచారం అందించాలని ఆయన కోరారు. అనధికారిక మద్యంతో పాటు మాదకద్రవ్యాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మాదకద్రవ్యాలను కట్టడి చేయడంలో ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఏ ప్రాంతంలోనైనా మాదకద్రవ్యాలు, అనధికారికి మద్యం విక్రయిస్తున్న వారి సమాచారం అందించాలని ఆయన సూచించారు. పట్టణంలో మాదకద్రవ్యాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. యువత మాదకద్రవ్యాల విషయంలో జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. అనంతరం అనధికారిక మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులు
# చెప్పుకుంటూ పోతూ ఉంటే రోజులు సరిపోవు

**మంత్రి నారాయణ**



నెల్లూరు,మనం న్యూస్, (కార్పోరేషన్): ప్రభుత్వ ఖజానా ఖాళీ అని...రూ. 10 లక్షల కోట్లు అప్పులో ఉన్నా...కేవలం అధికారంలోకి వంద రోజుల్లోనే ప్రజలకి సుపరిపాలన అందించామని...రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. సోమవారం నెల్లూరు నగరం 3 డివిజన్ ప్రశాంతి నగర్ సెంటర్ ..మైపాడు రోడ్ తదితర ప్రాంతాల్లో టీడీపీ నాయకులతో కలిసి మంత్రి నారాయణ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. డివిజన్‌లో ఇళ్ల వద్దకు వెళ్లిన మంత్రి ప్రజలకు కరపత్రాలను అందజేసి వారితో ఆప్యాయంగా మాట్లాడారు.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోయినా.... గత ప్రభుత్వం కారణంగా అప్పుల్లో కూరుకుపోయినా...ఇచ్చిన మాటని నిలబెట్టుకోవాలని... రాష్ట్రంలోని ఫించన్లుదారులందరికి 1వతేదీ ఫించన్లు అందచేస్తోన్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అధికారం చేపట్టిన తొలి 100 రోజుల్లోనే ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పనులు చేపట్టినందుకు సంతోషంగా ఉందని ప్రజలు చెబుతున్నారని చెప్పారు. ఇందులో భాగంగా పెన్షన్ల విషయంలో చెప్పిన మాట ప్రకారం రూ.3000 పింఛన్‌ను రూ.4000లకు చేశారని, దివ్యాంగులకు ఏకంగా రూ.6000 పెన్షన్ నగదు ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా కూటమి ప్రభుత్వం పెన్షన్ల విషయంలో చాలా మేలు చేసిందని ప్రజలు ఆనందంగా ఉన్నారని చెప్పారు. అలాగే ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న వారి కోసం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 16437 మందికి ఉపాధి కల్పించేవిధంగా చర్యలు తీసుకున్నామన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక 1వతేదే ఉద్యోగస్తులందరికి జీతాలు ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో ఏ రోజు జీతాలు పడుతాయో తెలియని పరిస్థితిలో ఉద్యోగులు పని చేశారని విమర్శించారు. అధికారులు హ్యాపీగా ఉంటేనే పరిపాలన సక్రమంగా ఉంటుందని ఆలోచన చేసే ముఖ్యమంత్రి చంద్రబాబు అని చెప్పారు. అదేవిధంగా గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ.1674 కోట్ల నిధులను రైతులకు ఇవ్వడం జరిగిందని చెప్పారు. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను గత ప్రభుత్వం దుర్వినియోగం చేసి అభివృద్ధిని మరచిపోతే... కూటమి ప్రభుత్వం రాగానే రూ.1452 కోట్లు పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చి అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు తీయిస్తున్నామన్నారు. పేదవాడు 5 రూపాయలకే కడుపునిండా భోజనం చేసే అన్నక్యాంటీన్లను మూయించి... 2 లక్షల 25వేల మంది పేదల నోటికాడ కూడు తీయించిన శాపమే కొట్టి జగన్‌కు 11 సీట్లకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. అలాంటి కూటమి ప్రభుత్వం రాగానే పేదలను దృష్టిలో పెట్టుకుని చెప్పిన మాట ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 175 అన్నక్యాంటీన్లను రీఓపెన్ చేశామని తెలియజేశారు. మిగతా క్యాంటీన్లను కూడా ఈ నెలాఖరులోపు పునః ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. అదే విధంగా రూరల్ నియోజకవర్గంలో అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 400 అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకువస్తామని..వీటి వల్ల సుమారు 5 లక్షల మంది నిరుపేదలు కడుపునిండా భోజనం చేయవచ్చని అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ప్రజలకు నష్టం సమకూర్చే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశామని చెప్పారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ఉన్న కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పునఃప్రారంభిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం మళ్లీ కేంద్రం నుంచి కూటమి ప్రభుత్వానికి రూ.300 కోట్లు ఇచ్చిందని, ఆ నిధులను పంచాయతీల అభివృద్ధికి ఖర్చు చేస్తే మళ్లీ కేంద్రప్రభుత్వం నిధులు ఇచ్చే అవకాశం ఉందన్నారు. కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా సక్రమంగా ఖర్చు పెట్టలేని దరిద్రపు ప్రభుత్వం వైసీపీ అని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులను చెప్పుకుంటూ పోతే కనీసం 100 రోజులు అయిపోతాయని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ,మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి నగరాధ్యక్షుడు మామిడాల మధు, పలువురు కార్పొరేటర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.




## లడ్డూ ప్రసాదంలో తప్పు చేసి ఉంటే..

# నేను నా కుటుంబం సర్వ నాశనం: భూమన ప్రమాణం





తిరుమల,23సెప్టెంబర్,మనం న్యూస్ : తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వాడినట్లు సీఎం చంద్రబాబు చేసిన ఆరోపణలపై.. టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. సోమవారం ఆయన తిరుమల వచ్చారు.వేంకటేశ్వరస్వామి పుష్కరణిలో స్నానం చేసిన ఆయ న.. స్వామి ఆలయం ఎదుట టెంకాయ కొట్టారు. ఆ తర్వాత స్వామివారి అఖిలాండం దగ్గర కర్పూర దీపం వెలిగించారు. హారతి పట్టుకుని ప్రమాణం చేశారు.లడ్డూ ప్రసాదంలో కొవ్వు కలిపినట్లయితే.. అపచారం చేసి ఉంటే.. భూమన కరుణాకర్ రెడ్డి అనే నేను.. నా కుటుంబం సర్వ నాశనం అవుతుంది అం టూ ప్రమాణం చేశారు. అఖిలాండం దగ్గర.. భూమున కరు ణాకర్ రెడ్డి చేసిన ప్రమాణంతో.. అక్కడే ఉన్న పోలీసులు అత న్ని అక్కడి నుంచి బలవంతంగా లాక్కెళ్లారు. రాజకీయ మాట లు.. రాజకీయ ప్రమాణాలకు అవకాశం లేదంటూ పోలీసులు వాదించటం విశేషం. లడ్డూ ప్రసాదం అపవిత్రం అయినట్లు సీఎం చంద్రబాబు ఆరోపించిన తర్వాత రోజే.. టీటీడీ మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి స్పందించారు. అప్పట్లోనే ఆయన సవా ల్ చేశారు. అందుకు తగ్గట్టుగానే ఆయన.. తడిబ ట్టలతో తిరు మల వేంకటేశ్వరస్వామి సన్నిధిలో.. అఖిలాండం దగ్గర హారతి వెలిగించి ప్రమాణం చేశారు భూమన కరుణాకర్ రెడ్డి. ఆయన వెంట తిరుపతి ఎంపీ గురుమూర్తి వారి కుమారుడు అభినయ రెడ్డి ఉన్నారు.

---

# 27న చంద్రగిరి కోట సౌండ్ అండ్ లైట్స్ షో ప్రారంభం

**ప్రపంచ పర్యాటక దినం ఎలాంటి లోటుపాట్లు లేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి చే వర్చువల్ విధానంలో ఏర్పాట్లు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**



తిరుపతి, సెప్టెంబర్23: ప్రపంచ పర్యాటక దినాన్ని ఈ నెల సెప్టెంబర్ 27న ఘనంగా నిర్వహించాలని, చంద్రగిరి కోట సౌండ్ అండ్ లైట్స్ షో ను ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ గా అదే రోజున ప్రారంభించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు.

సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నందు ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, రాష్ట్ర పర్యటక శాఖ, లక్స్ అండ్ డెసిబెల్స్ ప్రైవేటు భాగస్వామ్యంతో సంయుక్తంగా పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పి పి పి) విధానంలో సుమారు రూ.6 కోట్లతో చంద్రగిరి కోట నందు లైట్స్ అండ్ సౌండ్ షో ఏర్పాటుతో పర్యాటకులను ఆకట్టుకునేలా ఏర్పాటు చేసి ఈనెల 27న గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల చేతుల మీదుగా వర్చువల్ విధానంలో ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు సమన్వయంతో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించి అధికారులను ఆదేశించారు. ఎపిటిడిసి డివిఎం, పర్యాటక శాఖ అధికారులు పూర్తి బాధ్యతగా ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చూడాలని అన్నారు.


సౌండ్ అండ్ లైట్స్ షో ఏర్పాటుతో చంద్రగిరి కోట నందు పర్యాటకులను ఎక్కువగా ఆకర్షించే అవకాశాలు ఉన్నాయని అధికారులు వివరించారు.

ఈ సమావేశంలో పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు డా. రమణ ప్రసాద్, ఏపీటీడిసి డివిఎం గిరిధర్ రెడ్డి, ఈఈ సుబ్రమణ్యం, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేంద్ర నాథ్ రెడ్డి, కేంద్ర ఆర్కియాలజీ సబ్ సర్కిల్ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్, లక్స్ అండ్ డిసిబుల్స్ ప్రతినిధి శివ, తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 224 అర్జీలు

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్ ) లో వచ్చిన అర్జీలను నిర్దేశిత గడువు లోగా అర్థవంతంగా పరిష్కరించాలి: డా.ఎస్. వెంకటేశ్వర్**

తిరుపతిటౌన్, సెప్టెంబర్ 23 : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను నిర్దేశించిన గడువు లోపు పరిష్కారం చూపాలని, అలసత్వం వహించరాదని జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జెసి శుభం బన్సల్, డి ఆర్ ఓ పెంచల్ కిషోర్, డిప్యూటీ కలెక్టర్లు చంద్రశేఖర్ నాయుడు, రామ్మోహన్, నరసింహులు తో కలిసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు**

రెవెన్యూ శాఖ %-% 144 , పంచాయతీరాజ్ శాఖ -9, డి.ఆర్.డి.ఏ - 12, పోలీస్ శాఖ -7, సర్వే -5, ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ -5, ఎం.ఏ.యు.డి - 7, ట్రైబల్ వెల్ఫేర్ -1, డిసెబిలిటీ -4, విద్యా శాఖ - 2, ఎంప్లాయిమెంట్ -2, ఏ.పి.ఎస్.ఆర్.టి.సి -1, దేవాదాయ శాఖ -3, ఖజానా శాఖ -1, రిజిస్ట్రేషన్ -1, నేషనల్ హై వే -1 , ఇరిగేషన్ -3, మైన్స్ అండ్ జువాలజీ - 2, పి.డి డ్వామా - 2, ఏ.పి. స్టేట్ వక్ఫ్ బోర్డు - 1, ఐ.సి.డి.ఎస్ - 2, హౌసింగ్ - 1, జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ -3, రుయా -1, సివిల్ సప్లైస్ - 1, మెప్మా -1, ఐ ఎండ్ పి ఆర్ -2 వెరసి మొత్తం 224 వినతులు రావడం జరిగిందని అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా నాణ్యతగా, అర్థవంతంగా పరిష్కరించాలని గ్రీవెన్స్ కు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.

కార్యక్రమానికి ముందుగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ వరద బాధితుల సహాయార్థం ఎంతో ఉదారంగా విరాళాలు అందచేసిన అధికారులు, వారి సిబ్బంది అందరికీ మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.

---

# మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**ప్రజల నుండి అందే ప్రతి అర్జీని నాణ్యతగా, అర్థవంతంగా రీ ఓపెన్ కి తావులేకుండా సకాలంలో పరిష్కరించాలి**

**ఈ నెల 20 వ తేది నుండి 26 వరకు జరగనున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని అధికారులు సమిష్టి కృషితో విజయవంతం చేయాలి**

**1.0 కింద మంజూరు చేయబడిన అన్ని గృహాలు మార్చి, 2025 నాటికి పూర్తి చేయాలి: జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్**






తిరుపతి, సెప్టెంబర్ 23: మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక (%గా+=గా%) ద్వారా ప్రజల నుండి అందే ప్రతి అర్జీని నాణ్యతగా, అర్థవంతంగా రీ ఓపెన్ కి తావులేకుండా సకాలంలో పరిష్కరించాలనీ, అలాగే ఈ నెల 20 నుంచి 26 వ తేది వరకు జరగనున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని జిల్లా అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని పలు శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు అందిన ఫిర్యాదుల పరిష్కారం మరియు రీ ఓపెన్ చేసిన ఫిర్యాదులపై, ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం పై జిల్లా జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక (%గా+=గా%) ద్వారా ప్రజల నుండి అందిన ప్రతి అర్జీని నిర్దేశిత గడువులోగా, నాణ్యతగా సకాలంలో పరిష్కరించాలని, ఫిర్యాదులు పరిష్కరించినవి మరల రీ ఓపెన్ కాకుండా నాణ్యతగా అర్జీదారుని సంతృప్తి మేరకు పరిష్కరించాలని, పరిష్కరించలేని ఫిర్యాదు ఐనచో సదరు కారణాన్ని అర్జీదారునికి స్పష్టంగా తెలియచేయాలని, ఏదైనా అదనపు సమాచారం అవసరమైతే అర్జీదారులని ఫోన్లో సంప్రదించి మాట్లాడాలనీ తెలుపగా వర్చువల్ గా పలువురు అధికారులు స్పందిస్తూ అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి మరీ తెలుసుకుని పరిష్కరిస్తున్నామని జాయింట్ కలెక్టర్ కి తెలిపారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా ఒకటికి, రెండుసార్లు చదివి అర్థం చేసుకోవాలని, కిందిస్థాయి సిబ్బందికి అప్పగించి ఏదో ఒక సమాధానం ఇస్తే మళ్లీ రీ ఓపెన్ అయితాయని దానికి సంబంధిత అధికారే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. పి జి ఆర్ ఎస్ ప్లాట్ఫారం ను చూస్తున్న కిందిస్థాయి సిబ్బందికి అవగాహన కల్పించేలా తగు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. అందరూ అధికారులు బాధ్యతగా పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రాధాన్యతగా చేపట్టాలని తెలిపారు.

ఈ నెల రాష్ట్ర వ్యాప్తంగా 20 నుండి 26వ తేదీ వరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో జిల్లాస్థాయి అధికారులందరూ సమన్వయంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం జిల్లా, మండల, గ్రామస్థాయిలలో విజయవంతంగా నిర్వహించడానికి అధికారులందరూ పక్కా ప్రణాళికతో మునిసిపల్, మండల స్థాయిలో, గ్రామస్థాయిలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అలాగే మన రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం దూర దృష్టితో స్వర్ణాంధ్ర 2047 విజన్ అభివృద్ధి కొరకు సమగ్ర కసరత్తు చేపట్టిందని తెలిపారు. అలాగే జిల్లాలో మంజూరైన గృహాలు అన్ని పూర్తి చేయాలని మన ఇల్లు మన గౌరవం పేరుతో ఈ నెల 28వ తేదీ ప్రభుత్వం ప్రత్యేక గృహ నిర్మాణ కార్యక్రమం చేపడుతుందని, ఈనెల 28న అన్ని గ్రామ పంచాయతీలు, అన్ని మున్సిపాలిటీల్లో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమాలను , లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 24 , 25 తేదీలలో గ్రామ వార్డు సచివాలయాలలో సంబంధిత ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో, వార్డ్ అసిస్టెంట్లతో, సంక్షేమ అసిస్టెంట్లతో టెక్నికల్ సిబ్బందితో హౌసింగ్ నిర్మాణం పనులపై సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని తెలిపారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న గృహ నిర్మాణాలు 2025 మార్చినాటికి పూర్తి చేయాలని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 1.0 కింద మంజూరైన ఇళ్లలో అసంపూర్తిగా ఉన్న వాటిని పూర్తి చేసేందుకు ఈనెల 28న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి గృహ నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ లు, గ్రామ వార్డు సచివాలయ అధికారిణి సుశీల దేవి, హౌసింగ్ పి.డి వెంకటేశ్వర్ రావు, సి.పి. ఓ వెంకటేశ్వర్లు తదితర జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---




## బిజెపిలో సభ్యత్వాల వెల్లువ...
## బిజెపి జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్.

తిరుపతి సెప్టెంబర్ 23 మనం న్యూస్: తిరుపతి కొర్లగుంట నందు జిల్లా కార్యదర్శి మల్ల కుప్పం శేఖర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని భారీ స్థాయిలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జాతీయ కార్యదర్శి, మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ అరవింద్ మీనన్ విచ్చేశారు. వీరికి తిరుపతిజిల్లా అధ్యక్షులు డా.చంద్రప్ప , కార్యదర్శి ముని సుబ్రహ్మణ్యం , అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి , స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య అతిథులచే వార్డులోని సభ్యులకు అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అజయ్ కుమార్ , సామంచి శ్రీనివాస్ , పొనగంటి భాస్కర్ ,కండ్రిగ ఉమా , సుచరిత , ప్రభాకర్ , ప్రభాకర్ నాయుడు ,విజయ్ కుమార్ ,తేజ , లక్ష్మి మోహన్ , నేసునూరు మోహన్, సత్య, నవీన్ కుమార్ రెడ్డి ,చంద్రబాబు యాదవ్ బిజెపి కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర 2047 గోడ పత్రికను
## విడుదల చేసిన జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్




తిరుపతిటౌన్, సెప్టెంబర్ 23: స్వర్ణాంధ్ర 2047 గోడ పత్రికను జెసి శుభం బన్సల్ తో కలిసి పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు నేటి సోమవారం విడుదల చేసిన జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వర్ణాంధ్ర 2047 గోడ పత్రికను విడుదల చేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ తయారీ ఆచరణాత్మకంగా ఉండేలా మండల, జిల్లా, రాష్ట్ర విజన్ డాక్యుమెంట్ తయారీకి మార్గదర్శకాలు జారీ చేసిన నేపథ్యంలో మన జిల్లా విజన్ డాక్యుమెంట్ పక్కాగా తయారు చేయాలనీ జిల్లా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ఎస్డిసీ లు చంద్రశేఖర్ నాయుడు, రామ్మోహన్, నరసింహులు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ
## మార్గదర్శక మండల సభ్యుల సమావేశం....




చంద్రగిరి సెప్టెంబర్ 23 మనం న్యూస్ : పవిత్రత పరిరక్షణ హిందూ దేవాలయాల స్వయం ప్రతిపత్తి తోనే సాధ్యపడుతుందని విశ్వహిందూ పరిషత్ భాగ్య నగర క్షేత్ర కేంద్రీయ మార్గదర్శక మండలి సభ్యులు అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ మార్గదర్శక మండల సభ్యులు హిందూ దేవాలయాల పవిత్ర పరిరక్షణపై సోమవారం చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురం లోని శ్రీ లలితా పీఠం వశిష్టాశ్రమంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో లడ్డు ఇతర ప్రసాదాల తయారీలో కల్తీ నెయ్యి వాడటం పైన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆరోపణల పైన నిష్పక్షపాతంగా న్యాయ విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి దుర్మార్గానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. హిందూ దేవాలయాల పైన రాష్ట్ర ప్రభుత్వం యొక్క అజమాయిషిని తొలగించి సొంతంగా పాలన సాగించుకునేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. ఒకప్పటి మాదిరిగా హిందూ ధార్మిక సంస్థలు విశ్వాస, ఆధ్యాత్మిక కేంద్రాలుగా రూపుదిద్దుకోవాలని ఆశిభావం వ్యక్తం చేశారు. హిందూ భక్తుల హక్కులను హిందూ ధార్మిక సంస్థల స్వేచ్ఛను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.అపవిత్ర కార్యక్రమాలతో హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని దీని ప్రభావం మరింత విజృంభించక ముందే తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగ్య నగర క్షేత్ర తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల హిందూ ధార్మిక పరిరక్షణ మండల సభ్యులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం




రామసముద్రం,సెప్టెంబర్ 23 మనం న్యూస్: ఇది మంచి ప్రభుత్వం 100 రోజుల పాలనలో ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆదేశాల మేరకు చంబకూరు గ్రామపంచాయతీ ఇంటింటికి తిరగడం తిరగడం జరిగింది. ఇందులో సచివాలయం సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేనా నాయకులు ఇంటింటి కార్యక్రమంలో నూరు రోజులు పాలనలో ఈ ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకి చెప్పి రానున్న కాలంలో కూడా ఈ ప్రభుత్వము ప్రజలను మేలు చేసే విధంగా ముందుకు తీసుకెళ్తదనేసి అందరూ ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది.

## టేక్ హెూండా ఛాంపియన్గా నారాయణ విద్యార్థి...




బంగారుపాలెం. చిత్తూరు సెప్టెంబర్ 23 మనం న్యూస్: చిత్తూరు... కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జరిగిన టెక్ హెూండా ఛాంపియన్షిప్ పోటీల్లో చిత్తూరు లోని గిరింపేట నారాయణ విద్యాసంస్థలు చెందిన జబ్బా అనే విద్యార్థి ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం నిలిచి బంగారు పతకం సాధించింది ఈ సందర్భంగా సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఏజీఎం .రవీంద్ర పని కుమార్. ప్రిన్సిపల్ వేదవతి. ఆర్ ఐ ప్రసాద్. ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు

## వరసిద్ధుడి సేవలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్




కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారు దర్శించుకున్నారు. సోమవారం సాయంత్రం కాణిపాకం ఆలయం వద్దకు చేరుకున్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారికి, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ నాయుడు గారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వీరితో పాటుగా మహాటీవీ ఎండీ వంశీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు. దర్శనంతరం వీరికి ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి చిత్రపటన్ని, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## శివుని దర్శించుకున్న గురిజాల ఎమ్మెల్యే శ్రీనివాస్



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 23,మనం న్యూస్. గురిజాల ఎమ్మెల్యే శ్రీనివాస్ సోమవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు.అయన కు ఆలయాధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

## ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా పూజ కార్యక్రమం



శ్రీకాళహస్తి రూరల్, సెప్టెంబర్ 23,మనం న్యూస్.శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి ప్రసాదం లడ్డులో జరిగిన కల్తీ పై నిరసన తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ గారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి మండలం తొండమనాడు గ్రామంలో ని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రాయశ్చిత పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజూరు చక్రధర్ గారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డును అపవిత్రం చేసిన దుర్మార్గులకు తగిన శిక్ష పడాలని కోరారు.కార్యక్రమంలో గంగాధర్,తుపాకుల రామయ్య,కఠారి వెంకటేష్,శరత్ కుమార్, పవన్,నాగరాజు,శ్రీనివాసులు,తోట సురేష్, కృష్ణ తేజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 23,మనం న్యూస్. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా బుచ్చినాయుడు కండిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోశానిటేషన్ కార్మికులకు సోమవారం రక్త పరీక్షలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రత బాగుండాలని పరిశుభ్రత చేసే సానిటరీ కార్మికులు, కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటేనే అది సాధ్యమవుతుందన్నారు.పనిచేసేటప్పుడు విధిగా చెప్పులు ధరించి ముళ్ళు, సీసా పెంకులు,

చీలలు నుండి రక్షణ పొందాలి. ఏమైనా గుచ్చుకుంటే వెంటనే హాస్పిటల్ కి వచ్చి టీటీ ఇంజక్షన్ వేసుకుని మాత్రలు తీసుకోవాలన్నారు. 30 సంవత్సరములు పూర్తయిన వారందరూ విధిగా బిపి, షుగర్ టెస్టులు చేసుకుని తొందరగా జబ్బులు గుర్తించి వాటికి ట్రీట్మెంట్ కొనసాగించుకోవాలన్నారు . అలాగే మద్యపానము ధూమపానము ఇతర ఇతర వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమరావు, పంచాయతీ సెక్రెటరీ లు, ల్యాబ్ టెక్నీషియన్ అనూష పాల్గొన్నారు.

## శివుని దర్శించుకున్న గురు మధనానంద సరస్వతి



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 23,మనం న్యూస్.పరమహంస పిఠాధిపతి శ్రీ గురు మధనానంద సరస్వతి సోమవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. తెలంగాణ మెదక్ జిల్లా కు చెందిన స్వామీజీ కి ఆలయాధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

## తిరుమల శ్రీవారి ప్రసాదం కల్తీతో హిందువుల మనోభావాలను దెబ్బతీశారు: ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 23,మనం న్యూస్. తిరుమల శ్రీవారి ప్రసాదం కల్తీతో హిందువుల మనోభావాలను గత పాలకులు దెబ్బతీశారని ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి అన్నారు.తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంపై శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద సోమవారం పత్రికా సమావేశం నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, గత చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి వెంకటేశ్వర స్వామిని అపహాస్యం చేసే విధంగా పాలన విధానమైన నిర్ణయాలు తీసుకోవడం దారుణమని అన్నారు.లడ్డు కల్తీ పై వైసిపి నాయకులను ప్రతి ఒక్క హిందూ నిలదీయాలని కోరారు. శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం లో కూడా గెలిచిన రెండో రోజు వచ్చి తనిఖీలు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు.అందులో భాగంగా నెయ్యిని కూడా శాంపుల్ తీసుకొని వెళ్లడం దానిని కూడా టెస్టింగ్ కి పంపడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వైష్ణవి నెయ్యిని శ్రీకాళహస్తి దేవస్థానం ప్రసాదాలకు వాడుతున్నారని దాని నాణ్యతను కూడా ల్యాబ్ కు పంపించి పరీక్ష చేస్తామని చెప్పారు.అనంతరం దేవస్థానంలోని ప్రసాదం పోటును ఎమ్మెల్యే పరిశీలించారు.

# రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే మా ధ్యేయం...



**ప్రజల మన్నలందుకుంటున్న ఇది మంచి ప్రభుత్వం**

**ఈనెల 26న చిత్తూరులో ఎంఎస్ఎంఈ ల పై అవగాహన సదస్సు**

**ఇది నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపుతుంది**

**సద్వినియోగం చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చిన చిత్తూరు ఎంపీ దగుమళ్ళ**

**ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ప్రసాద రావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

మనం న్యూస్ ప్రతినిధి, చిత్తూరు, సెప్టెంబర్-23: రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు. నిత్యం ప్రజల అభ్యున్నత కోసం పాటుపడుతున్న ఇది మంచి ప్రభుత్వం అని ఆయన కొనియాడారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి100 రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో .. సోమవారం చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, రమణయ్య గారి పల్లెలో 'ఇది మంచి ప్రభుత్వం' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు , చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని , కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలిసి పాల్గొన్నారు.

అంతకుముందు పాకాల మండలానికి చేరుకున్న చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద రావుకి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తూ.., ప్రభుత్వ పథకాల కరపత్రాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా రమణయ్య గారి పల్లెలో ఏర్పాటుచేసిన "ప్రజావేదిక" -"ఇది మంచి ప్రభుత్వం" అనే సభలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో చిత్తూరు పార్లమెంటును అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానన్నారు. ఈ నేపథ్యంలోనే చిత్తూరు పార్లమెంటు ప్రగతి కోసం సంస్కరణలను తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నానన్నారు. ముఖ్యంగా అన్నదాతలను అన్ని విధాల ఆదుకునేందుకు, మామిడి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ క్రమంలోనే ఫుడ్ ప్రాసెసింగ్ చేసేందుకు చిత్తూరు పార్లమెంటు పరిధిలో మామిడి బోర్డును ఏర్పాటు చేసేందుకు కేంద్ర మంత్రులకు వినతులను సమర్పించినట్లు తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా రెండుగా విభజన జరిగిన దరిమిలా.., విద్యాసంస్థలన్నీ తిరుపతికే పరిమితం కావడంతో.. విద్య విషయంలో చిత్తూరు జిల్లాకు జరిగిన లోటును దృష్టిలో ఉంచుకొని, దీన్ని భర్తీ చేయడంతో పాటు,

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ఉన్నత విద్యనందించేందుకు సెంట్రల్ యూనివర్సిటీ స్థాపనకు కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల ప్రగతితో పాటు, జిల్లాలో నెలకొన్న నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు ఎం ఎస్ ఎం ఈ ల ప్రాధాన్యతను తాను గుర్తించినట్లు ఆయన తెలియజేశారు. అందుకోసమే ఈనెల 26న చిత్తూరు కేంద్రంగా డియర్ డి ఏ ఆధ్వర్యంలో ఎం ఎస్ ఎం ఈ ల పై అవగాహన సదస్సును నిర్వహించి, నిరుద్యోగ యువత ప్రతిభ ఆధారంగా తక్షణం రుణాలను మంజూరు చేయించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రసాద రావు చెప్పారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం అమలుపరిచిన 40 అభివృద్ధి, సంక్షేమ పథకాల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. వీటిని చిత్తూరు పార్లమెంటు ప్రజలకు చేరు చేయాలనే లక్ష్యంతో తాను పనిచేస్తున్నట్లు వివరించారు. ఇందులో భాగంగానే..

చంద్రగిరి నియోజకవర్గంలోని పాకాల రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో కొత్త కోచ్ డిపోను నిర్మించనున్నట్లు తెలియజేసారు. దీనికి సంబంధించి ఇప్పటికే కేంద్ర రైల్వే శాఖ కూడా ఆమోదం తెలిపిందన్నారు. ఏడు నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేల సంయుక్త ఆధ్వర్యంలో లక్ష్యాలను పూర్తి చేసేందుకు తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నానన్నారు. ఆయా నియోజకవర్గాల శాసనసభ్యుల ప్రతిపాదనలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి.., ఎమ్మెల్యేలు కోరిన నిధులను తెచ్చేందుకు పాటుపడుతున్నానన్నారు. అనంతరం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ.. చంద్రగిరి ప్రజలు తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా పని చేస్తున్నానన్నారు. ఎన్డీఏ సర్కార్ ఏర్పడిన వంద రోజులలో మెగా డీఎస్సీ, సామాజిక పింఛన్లు, ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయడం, పంచాయతీరాజ్ శాఖకు పూర్వ వైభవాన్ని తీసుకురావడం, పేదవాడి ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడం, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం స్కిల్ డెవలప్మెంట్ పై దృష్టి సారించడం.., గత వైసీపీ సర్కార్ పాలనలో గాడి తప్పిన వ్యవస్థలను సరిదిద్ది.., రాష్ట్ర ప్రజలకు సుపరిపాలనను అందించిన ఇది మంచి ప్రభుత్వమని పులివర్తి నాని కొనియాడారు. ఇదంతా కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వల్లే సాధ్యమైందన్నారు.

ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండల అధికారులు, టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

**పొలం పిలుస్తోంది పోస్టర్ల ఆవిష్కరణ**

ఇది మంచి ప్రభుత్వమనే కార్యక్రమంలో భాగంగా సోమవారం పాకాల మండలం, రమణయ్య గారి పల్లెలో నిర్వహించిన ప్రజావేదిక సభలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు , చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అధికారులతో కలిసి పొలం పిలుస్తోందనే వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. పొలం పిలుస్తోందనే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు అధికారులకు సూచించారు.

## రమణయ్యగారిపల్లిలో ఆర్.ఓ ప్లాంట్ ను

# ప్రారంభించిన చంద్రగిరి ఎమ్మెల్యే,చిత్తూరు ఎంపీ....

**ఇది మంచి ప్రభుత్వం"మారుమూల గ్రామాల నుంచి అభివృద్ధికి పట్టం....చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**




పాకాల, సెప్టెంబర్ 23,మనం న్యూస్:తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం రమణయ్యగారిపల్లిలో ఇది మంచి ప్రభుత్వం ప్రజావేదికను సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.ఈ సమావేశంలో పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి పాల్గొని వందరోజుల పాలన గురించి ప్రసంగించారు.రమణయ్యగారిపల్లికి చేరుకున్న తమ అభిమాన నాయకుడు పులివర్తి నానికి యువత టపా కాయలు పేల్చుతూ హర్షద్వానాల చేస్తూ ఉండగా,మహిళలు మంగళ హారతులు పడుతూ అపూర్వంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావులు మాట్లాడుతూ రమణయ్యగారిపల్లిలో ఆర్.ఓ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగిందని,అలాగే ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను ఇవ్వడం,స్టిక్కర్లు అంటించడం జరిగిందని పేర్కొన్నారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించి,ఎన్నో కష్టాలను అధిగమించి 100 రోజుల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం రమణయ్యగారిపల్లి పంచాయతీలో అధికారులు,మండల కూటమి పార్టీల నాయకులతో కలిసి"ఇది మంచి ప్రభుత్వం"ప్రజావేదికను నిర్వహించారు.

మా పెద్దాయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,యువ నాయకుడు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల ఆధ్వర్యంలో అభివృద్ధి చేయడానికి తాను కంకణ బద్ధుడై పని చేస్తానని చెప్పారు.రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వం హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపైనే దృష్టి సారిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అండదండలతో తనదైన శైలిలో పాలన ప్రారంభించారని చెప్పారు.గత ప్రభుత్వ పాలనలో అన్ని రంగాలు నిర్వీర్యమైపోయాయని,రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అతలాకుతలంగా మారిందని తెలిపారు.రాష్ట్రం అప్పుల ఊబిలో కూరకుపోయి ఉండినా నెమ్మదిగా పరిస్థితిని చక్కబెట్టుకుంటూ 100 రోజుల పాలనను ప్రజా సంక్షేమం,అభివృద్ధి వైపు సాగించినట్లు వివరించారు.

**సూపర్ సిక్స్ పథకాల అమలుకు శ్రీకారం....**

ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు ఉమ్మడిగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలకు ప్రమాణ స్వీకారం చేసిన వేదిక పైనుంచే కార్యరూపం ఇచ్చారని తెలిపారు.జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషించే విద్యా శాఖను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి మెగా డీఎస్సీ నోటిఫికేషన్,అవ్వ తాతలకు,ప్రత్యేక ప్రతిభావంతులు తదితరులుకు అందించే ఎన్టీఆర్ సామాజిక పింఛన్లను పెంచడం వంటి వాటిపై సంతకాలు చేసి,వాటికి కార్యరూపం ఇచ్చారని చెప్పారు.పాలన చేపట్టిన తొలి రోజుల్లోనే

రైతన్నలకు ఆలంబనగా రాయతీతో విత్తనాలను అందించారన్నారు.రైతులను భయపెట్టే విధంగా గత ప్రభుత్వం రూపొందించిన భూ హక్కు చట్టాన్ని రద్దు చేశారని తెలియజేశారు.వరదల రూపంలో అనుకోని విధంగా విజయవాడకు ఆపద వస్తే పది రోజుల పాటు వాహనంలో నిద్రించి వరద నీటిలోనే తిరుగుతూ ప్రజలకు తానున్నానంటూ భరోసా కల్పించిన నిజమైన అరుదైన నాయకుడు మా పెద్దాయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని వర్ణించారు.ఉద్యోగస్తులకు వేతనాలు,పింఛనుదారులకు పింఛన్లు ఒకటవ తేదీనే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందిస్తున్నదన్నారు.ఇన్ని విజయాలు ప్రజల అండదండలతో సాధించగలిగినట్లు సభా ముఖంగా ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నాగరాజు నాయుడు,మాజీ జెడ్పిటిసి సురేష్ చౌదరి,ఎంపీటీసీ విజయసింహా రెడ్డి,షాజహాన్ భాష,జనసేన పార్టీ అధ్యక్షుడు తలారి గురునాథ్,సర్పంచ్ యువరాజు,ఆనంద చౌదరి,కృష్ణమనేని సావిత్రి,ఎంపీపీ లోకనాథం,ఎంపీడీఓ,తాసిల్దార్లు,ఇతర శాఖల అధికారులు,సచివాలయ కార్యదర్శులు,సిబ్బంది,శివారెడ్డి ప్రకాష్,పురుషోత్తం రెడ్డి,కూటమి మండల నాయకులు,కార్యకర్తలు,యువత,మహిళలు పాల్గొన్నారు.

# ప్రజలందరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛ తిరుపతి సాధ్యం

**ప్లాస్టిక్ నియంత్రణకు సహకరించండి.**

**కమిషనర్ ఎన్. మౌర్య**



ప్రజలందరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛ తిరుపతి సాధ్యమవుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో బాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలకు సంబందించిన పోస్టర్లను సోమవారం కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కమిషనర్ మౌర్య మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో 2017 సంవత్సరం లో స్వచ్ఛత హి సేవ ను ప్రారంబించారన్నారు. 2017 నుంచి 2023 వరకు విభిన్న రకాల థీమ్ తో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. తిరుపతి నగర పాలక సంస్థ 2024 వ సంవత్సరం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వ తారీకు వరకు ప్రతి రోజు ఒక్కో థీమ్ తో తిరుపతి నగరం నందు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.సంపూర్ణ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత అనే థీమ్ తో సెప్టెంబర్ 17 వ తేదీన ర్యాలీ ని ప్రారంబించామని, ప్రతి వార్డ్ లో తడి,పొడి, ప్రమాదకర వ్యర్థాల వేరు చేయడంపై అవగాహన నిర్వహించామని అన్నారు. నగరంలోని కొన్ని చెత్త డంప్ కేంద్రాలు గుర్తించి ఆ ప్రాంతాలను శుభ్రపరిచి అక్కడ మొక్కలు నాటడం జరిగిందనారు. ఇందులో భాగంగానే నగరంలోని మురుగు కాలువల్లో చెత్త తొలగింపు పనులు చేస్తున్నామని అన్నారు. వర్షం వస్తే ఆటోనగర్, లక్ష్మీపురం వంటి వంటి ప్రాంతాల్లో వర్షపు నీరు రోడ్లపై ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కాలువల్లో చెత్త తొలగింపు వల్ల సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నగరంలో గుర్తించిన గుంతలను బాగు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మ్యాప్ మై ఇండియా యాప్ ద్వారా ప్రజలు సమస్యలను మా దృష్టికి తీసుకురావచ్చని అన్నారు. ఈ యాప్ ను అందరు డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు. సెప్టెంబర్ 26న తిరుపతి నగరంలో పలురకాల కార్యక్రమాలు నిర్వహించనున్నామని అన్నారు. పర్యాటక శాఖ సహకారంతో ఇందిరామైదానంలో వీధి నాటకాలు, ఇండోర్ స్టేడియంలో శానిటరీ వర్కర్స్ కి ఆరోగ్య పరీక్షలు, పి పి ఇ కిట్లు పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నామని అన్నారు. వేస్ట్ టు ఆర్ట్, వేస్ట్ టు వండర్ పోటీల కార్యక్రమం ఉందని ఇందులో అందరూ పాల్గొనవచ్చునని అన్నారు. ప్రత్యేకంగా స్కూల్స్ , కాలేజీ లు, యూనివర్సిటీలు , మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని వారి సృజనాత్మకతతో వేస్ట్ వస్తువుల నుంచి విబిన్న రకాలైనటువంటి వస్తువులను తయారు చేయవచ్చు అన్నారు. అలా చేసిన వాటిని 26వ తేదీ కచ్చపి ఆడిటోరియం వద్ద ప్రదర్శించవచ్చు అన్నారు. ఇందులో ఉత్తమమైన వాటిని గుర్తించి బహుమతులు ఇస్తామన్నారు. మొదటి బహుమతి పదివేలు, రెండవ బహుమతి 8వేలు, మూడవ బహుమతి ఐదు వేలు ఇస్తామని అన్నారు. కచ్చపి ఆడిటోరియం నందే తయారు చేసి ప్రదర్శించదలిచిన వారు తమ అధికారుల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. అలాగే ఉదయం ఆరు గంటలకు వివేకానంద కూడలి నుండి ఎస్వీ యూనివర్సిటీ పరిపాలన భవన్ వరకు మూడు కిలో మీటర్ల పరుగు పందెం నిర్వహిస్తామన్నారు. ఇందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతి ఐదు వేలు, రెండో బహుమతి మూడు వేలు, మూడో బహుమతి రెండు వేల రూపాయల నగదు బహుమతి ఇవ్వనున్నామని అన్నారు. అలాగే వినాయక సాగర్, ప్రకాశం పార్క్ నందిని పరిశుభ్రత కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, ఎమ్మెల్యే, మేయర్ తదితరులు పాల్గొంటారని అన్నారు. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా ఇటీవల పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించామని అన్నారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను వినియోగించ వద్దని ప్రజలను కోరారు. నగరంలోని డివైడర్ల మధ్యలో ఏర్పాటు చేసిన ప్రకటనల బోర్డులు ప్రభుత్వ అనుమతితోనే తొలగించడం జరిగిందని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ ఉన్నారు.



**ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి.**

**కమిషనర్ ఎన్. మౌర్య**

ప్రజల నుండి వచ్చిన సమస్యల వినతులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ పరిష్కార వేదిక కార్యక్రమంలో 44 వినతులు వచ్చాయి. తమకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని వీధి వ్యాపారస్థులు కోరారు, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, డ్రైనేజీ శుభ్రం చేయించాలని, ఇండ్లు మంజూరు చేయాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని పలువురు కమిషనర్ కు వినతులు అందించారు. అన్ని వినతులను కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన వినతు లను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అయా విభాగాలకు వచ్చిన వినతులకు వారే పరిష్కరించి, వారికి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డి.ఈ లు సంజయ్ కుమార్, మహేష్, రాజు, శ్రావణి, నరేంద్ర, సెక్రటరీ రాధిక, డి.సి.పి శ్రీనివాసులు రెడ్డి, రెవిన్యూ ఆఫీసర్లు సేతుమాదవ్, కె.ఎల్.వర్మ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, మేనేజర్ చిట్టిబాబు, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, ఉద్యానవన శాఖధికారి హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్స్ చెంచయ్య, సుమతి, తదితరులు ఉన్నారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో పోళిరెడ్డిపాళెంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కు విశేష స్పందన






స్విమ్స్, శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో దొరవారిసత్రం పిహెచ్ సి పరిధిలోని పోళిరెడ్డిపాళెంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమానికి విశేష స్పందన లభించినట్టు పోళిరెడ్డిపాళెం సర్పంచ్ గుర్రం హరిబాబు తెలిపారు. గ్రామంలోని ఎంపిపి స్కూల్లో సోమవారం ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రం హరిబాబు మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వినియోగం క్యాన్సర్ కు కారణమవుతుందన్నారు. 40 ఏళ్లు పైబడిన మహిళలందరూ మూడేళ్లకోసారి రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సు ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం దొరవారిసత్రం పిహెచ్ సి పరిధిలో క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

కాగా, ఈ శిబిరంలో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ క్యాంపునకు విశేషంగా ప్రజలు విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.

కాగా, దొరవారిసత్రం పిహెచ్ సి పరిధిలో సెప్టెంబరు 25న యెకొల్లు, సెప్టెంబరు 27న వేనుంబాక, సెప్టెంబరు 30న తొగరముడి పిహెచ్ సి పరిధిలోని కల్లూరులో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు.

ఈ కార్యక్రమంలో స్విమ్స్ శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.హరిత, ఎంపిటిసి కె.వెంకటరత్నమ్మ, అక్కరపాక సర్పంచ్ కె.ప్రభాకరరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సిహెచ్. మునికృష్ణయ్య, స్థానిక నాయకులు బట్టా శ్రీనివాసులు, చెన్నారెడ్డి సుధాకర్ రెడ్డి, సిహెచ్ఓ సంపూర్ణమ్మ, ఎంఎల్ హెచ్ పి శివగాయత్రి, ఏఎన్ఎం రుక్మిణి, నర్సింగ్ సిబ్బంది, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# కృష్ణాపురం మదరసా లో ఘనంగా మీలాద్ ఉన్ నబీ వేడుకలు.




వి.కోట సెప్టెంబర్ 23 మనం న్యూస్: మండలంలోని కృష్ణా పురంలో ఉన్న సయ్యద్ అలీ పీరాన్ ఎడుకేషనల్, ఛారిటబుల్ ట్రస్ట్ లో సోమవారం మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా మీలాద్ - ఉన్-నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మదరసా ట్రస్టీ దారుల్ ఉలూమ్ అహ్లె సున్నత్ హజ్రత్ సయ్యద్ అలీ పీరాన్ షా ఖాదరీ మక్కీ వారి పద్దెనిమిదో సంవత్సరం జరిగిన కార్యక్రమంలో భాగంగా ప్రవక్త పుట్టిన రోజు వేడుకలను హజ్రత్ మహ్మద్ జమాలుద్దీన్ సాహెబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవక్త కు చెందిన ఆనాటి చిహ్నాలు భక్తుల ప్రదర్శనకోసం ఉంచారు. కార్యక్రమానికి జిల్లా వాసుల కాకుండా తమిళనాడు, కర్నాటక ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలు అందించారు. ఈసందర్భంగా ట్రస్టీ సయ్యద్ అలీ పీరాన్ షా మాట్లాడుతూ శాంతి సందేశం తో అల్లా నమ్మిన ఇస్లాం చివరి ప్రవక్త మహ్మద్ ప్రవక్త అని ఆయన మార్గం ప్రపంచ శాంతి మార్గమన్నారు. ఇదే కార్యక్రమంలో వందలాది మంది హిందూ సోదరులు సైతం పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. అంతిమంగా మతాలు ఎన్ను న్నా శాంతి మార్గంలో పయనించేదే స్వచ్ఛమైన మతం అన్నారు. కార్యక్రమం సజావుగా జరిగేందుకు పర్యవేక్షించి స్థానిక అర్బన్ సిఐ సోమశేఖర్ రెడ్డి, ఎస్సై బాబు ల బృందానికి ట్రస్టీ అభినందించారు. కార్యక్రమంలో హజ్రత్ హమీదుల్లా సాహెబ్, మౌలానా ముజాహిద్ సాహెబ్, నియామత్ సాహెబ్, మౌలానా సలీముద్దీన్, సయ్యద్ ఇస్మాయిల్ (వేలూర్, ) మహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు పార్లమెంటులో సందడిగా

# "ఇదిమంచిప్రభుత్వం" అనే కార్యక్రమాలు..





**చిత్తూరు, పలమనేరులో జరిగిన "ఇదిమంచిప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యేలు అమర్ నాథ్ రెడ్డి, జగన్మోహన్,**

**ప్రజా ప్రతినిధులకు బ్రహ్మరథం పట్టిన ఆయా నియోజకవర్గాల కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు**

మనం న్యూస్ ప్రతినిధి చిత్తూరు, సెప్టెంబర్ -23: చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఇదిమంచిప్రభుత్వం అనే కార్యక్రమాలు సందడిగా సాగాయి. చిత్తూరు నియోజకవర్గంలోని ఐదవ వార్డు, అలాగే పలమనేరు నియోజకవర్గం లోని శంకర్ రాయల్ పేట ప్రాంతాలలో జరిగిన ఇదిమంచిప్రభుత్వం అనే కార్యక్రమాలలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు .., ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి , జగన్మోహన్ లతో కలిసి పాల్గొన్నారు.

ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తవడంతో జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో సోమవారం ' ఇదిమంచిప్రభుత్వం ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 26వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరగనుంది. తొలిరోజు ప్రారంభోత్సవానికి అన్ని నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు, అధికారులు హాజరయ్యారు. వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై 'ఇది మంచి ప్రభుత్వం' బ్రోచర్‌ను ఇంటింటికీ అందజేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వంద రోజుల్లో అవ్వా,తాతలకు నెలకు రూ.4 వేలు పింఛన్, దివ్యాంగులకు నెలకు రూ.6 వేలు అందిస్తున్నామని ఎంపీ, ఎమ్మెల్యేలు తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తుల భద్రత కల్పించామని పేర్కొన్నారు. నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ప్రకటన, అనేక మంది పేదల ఆకలి తీర్చుతున్న అన్న క్యాంటీన్‌ల ఏర్పాటు జరిగిందన్నారు. రైతుల వద్ద నుంచి ధాన్యం సకాలంలో కొనుగోలు చేసి ఆదుకున్నామని, వరదల సమయంలో సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు చేపడుతోందని వివరించారు.

చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ.. చిత్తూరు పార్లమెంటు ప్రజల ఆశీస్సులతో గెలుపొందిన తాను.., తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నానన్నారు. ఇందులో భాగంగానే ఇప్పటికే చిత్తూరు పార్లమెంట్ ప్రగతి కోసం అనేక సంస్కరణలను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా

పాకాల రైల్వే స్టేషన్ కు సంబంధించి కొత్త రైల్వే డిపోకు ఆమోదం లభించిందన్నారు..,

చిత్తూరు పార్లమెంటు పరిధిలోని చంద్రగిరి, పలమనేరు, పూతలపట్టు నియోజకవర్గాలలో మామిడి పంట దిగుబడి అధికంగా ఉన్న నేపథ్యంలో మ్యాంగో బోర్డు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు, అలాగే కుప్పం రైల్వే స్టేషన్ అభివృద్ధిపై దృష్టి సారించానన్నారు., చిత్తూరు రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు సరే వేగంగా సాగుతున్నాయని చెప్పారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కావలసిన నిధులను మంజూరు చేయడంలో తన వంతు కృషి చేస్తున్నానన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఈనెల 26న చిత్తూరు కేంద్రంగా డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ ల పై అవగాహన సదస్సు ను నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్నిటిని చిత్తూరు పార్లమెంటు ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానన్నారు.

# లడ్డు ప్రసాదం కల్తీ పై గత పాలకులను ఛీ కొడుతున్నారు.

**శివయ్య ప్రసాదల నాణ్యత పై ఆరోపణలున్నాయి**

**మాజీ ఎమ్మెల్యే ఎస్.వి నాయుడు**



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 23,మనం న్యూస్.తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో ఆవు, చేపల కొవ్వు వినియోగించిన్నట్లు వస్తున్న విమర్శలతో గత పాలకులను ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఛీ కొడుతున్నారని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు అన్నారు. ఆయన తన నివాసంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీవారి ఆలయంలో వలే శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ లడ్డు ప్రసాద్లో కూడా కల్తీ నెయ్యి వినియోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయన్నారు. గత పాలకులు చేసిన పాపాలను తొలిగించుకోవడానికి మూడో కంటికి తెలియకుండా స్వామి వారిని వేడుకుని విముక్తి పొందాలని గతంలో ఆలయాల్లో తప్పులు చేసిన వారికి సూచించారు. లేదంటే గతంలో శివుని తిట్టిన నత్కీరుని వలె ఘోరాతి ఘోరమైన శాపగ్రస్తులై అనారోగ్యానికి గురవుతారని చెప్పారు. అదేవిధంగా అన్నీ ఆలయాల్లో ప్రసాదాల తయారీలో వినియోగిస్తున్న కల్తీ నెయ్యి గుట్టు రట్టు చేయడానికి పరీక్షా కేంద్రాలను జిల్లా స్థాయిలో ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. శ్రీవారి లడ్డుప్రసాదాల్లో కల్తీ నెయ్యి వినియోగించిన నాటి పాలకులపై రాష్ట్ర ప్రభుత్వం తగు విచారణ చేయించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత పాలకులు అక్రమాలతో వల్ల గుడి నుంచి శివయ్య పారిపోయారన్నారు.ఇప్పుడిప్పుడే శివాలయంకు వస్తున్న స్వామివారిని తిరిగి వెళ్లకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సత్రవాడ ముని రామయ్య, మాజీ స్కిట్ చైర్మన్ గురు దశరథన్,తిరుపతి పార్లమెంటు తెలుగు రైతు ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు, మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయుడు,మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ నారాయణ యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మోహన్ నాయుడు, నాయకులు గోగినేని భాస్కర్ నాయుడు, గోగినేని సురేష్ నాయుడు, మాధవ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పొలం పిలుస్తోంది కార్యక్రమం




కుప్పం సెప్టెంబర్ 23 మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రేపు రామకుప్పం మండలంలో ఉదయం గ్రామాలలో ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి అమృత తెలిపారు. ప్రతి మంగళ, బుధవారాలలో వారానికి రెండు రోజులు చొప్పున, వారానికి నాలుగు గ్రామాలలో ప్రతిరోజు రెండు గ్రామాలలో ఉదయం ఒక గ్రామం సాయంత్రం ఒక గ్రామం చొప్పున, పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందులో వ్యవసాయం మరియు అనుబంధ శాఖల అధికారులు, రైతులతో కలసి పొలాలను సందర్శించి పంటలలో అనుసరించవలసిన నూతన ఆధునిక పద్ధతులు , తక్కువ పెట్టుబడి తో నాణ్యమైన అధిక దిగుబడిన పొందే పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం,ప్రకృతి వ్యవసాయం, పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం గురించి తెలియజేస్తూ అందులో వాడే కషాయాలు మరియు ద్రవ,ఘన జీవామృతం వాటి తయారీ పద్ధతులను, మట్టి నమూనా తీసే పద్ధతులు చేసి చూపించడం, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, పశు సంవర్ధక శాఖ, మరియు రైతులకు సంబంధించిన ఇతర శాఖల ద్వారా అమలయ్యే పథకాలు మరియు ఆ శాఖలలో ఉండేటటువంటి నూతన సాంకేతిక పద్ధతులు గురించి రైతులకు తెలియజేసి, రైతులతో చర్చ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున రైతు సోదరులందరూ ఈ కార్యక్రమాలకు హాజరయ్యి నూతన సాంకేతిక పద్ధతులు, వివిధ శాఖల ద్వారా అందజేసే పథకాల గురించి తెలుసు కొని వాటి ద్వారా లబ్ధి పొందాలని తెలియజేయడమైనది, ఈ కార్యక్రమాలకు గౌరవ ప్రజాప్రతినిధులు అందరూ కూడా హాజరు కావలసినదిగా మండల వ్యవసాయ అధికారి అమృత కోరారు .

# ఎంఆర్ పల్లి ప్రజల సమస్యలు పరిష్కరించండి:- కొట్టే హేమంత్ రాయల్



తిరుపతి, సెప్టెంబర్ 23 మనం న్యూస్:స్థానిక తిరుపతి మున్సిపల్ కార్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు మరియు 20వ డివిజన్ యూనిట్ ఇంచార్జ్ కొట్టే హేమంత్ రాయల్ ఆధ్వర్యంలో లో %వీ=% పల్లి లోని ప్రజల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ మౌర్య గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.... ఎం ఆర్ పల్లి 20 డివిజన్ ఉల్లిపట్టడ, పాత మాదిగ పల్లిలో ప్రజలు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్నారు, మున్సిపాలిటీ ప్రస్తుతం అందిస్తున్న త్రాగునీరు ప్రజల నిత్యవసరాలకు సరిపోవడం లేదు, కావున మా డివిజన్ ప్రజల అవసరాల రీత్యా యుద్ధ ప్రాతిపదికన సరిపడినంత మంచినీళ్లను సరఫరా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను, అదేవిధంగా ఎంఆర్ పల్లి నుండి మహిళా యూనివర్సిటీ వైపు వెళుతున్న సీతమ్మ రోడ్డు నందు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుచేసి వాహనాల అధిక వేగాన్ని నియంత్రించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను.స్పందించిన కమిషనర్ వెంటనే సభంధిత అధికారులకి విషయాన్ని తెలియ చేసి వెంటనే నూతన పైపు లైన్ ద్వారా నీటి సమస్యను పరిస్కారం చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ప్రవీణ్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ కి సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛత సేవా కార్యక్రమం



**నియోజకవర్గ ఇంచార్జి పి ఎస్ మునిరత్నం**

కుప్పం సెప్టెంబర్ 23 మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీ ప్రభుత్వ ఆసుపత్రిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న..స్వచ్ఛత హి సేవ కార్యక్రమం..కుప్పం నియోజకవర్గంలో నిర్వహించడమైనది.. మునిసిపల్ పారిశుద్ధ కార్మికులు. గ్రామపంచాయతీలకి సంబంధించి గ్రీన్ అంబాసిడర్స్ ల యొక్క ఆరోగ్యంపై శ్రద్ధ వహించి ప్రతి పట్టణంలోనూ పల్లెలోనూ స్వచ్ఛతను పాటించడానికి ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రమాణం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కడ పీడి వికాస్ మరమ్మత్ ఐఏఎస్ కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ మునిరత్నం డాక్టర్ సురేష్ బాబు ,మాజీ ఎంపీపీ డాక్టర్ బి వెంకటేష్ . బిజెపి నాయకులు శివశంకర్ , జనసేన నాయకులు నరేష్ కౌన్సిలర్లు మాజీ సర్పంచ్ గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు



# స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి భక్తులు తరలి రావాలి

**ఆలయ అర్చకులు ప్రతాప్ సింహ**

కుప్పం సెప్టెంబర్ 23 మనం న్యూస్: కుప్పం మండలం సంబంధించి బేటరాయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే కళ్యాణోత్సవానికి భక్తులు కదలి రావాలని ఆలయ అర్చకులు ప్రతాప్ సింహ్ కోరారు పేరటాసి మా సం మొదటి శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, నియోజకవర్గ ఇన్చార్జ్ పి.ఎస్ మునిరత్నం, ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ పాల్గొన్నారుఈ సందర్భంగా వారు కళ్యాణోత్సవం పత్రికలను విడుదల చేశారుఅనంతరం మాట్లాడుతూ 2014 వ సంవత్సరం నుండి వేటరాయ స్వామి దేవాలయ ప్రాంగణంలో టిటిడి ఆధ్వర్యంలో కల్యాణోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అలాంటిది గత ప్రభుత్వం హయములో ఐదు సంవత్సరాల కాలంలో కేవలం ఒక్కసారి మాత్రమే కళ్యాణోత్సవాన్ని నిర్వహించడం బాధాకరమన్నారు. పెరటాసి మాసం మూడవ శనివారం సందర్భంగా అక్టోబర్ 5వ తేదీ కళ్యణోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మన రాష్ట్రం నుండి కాకుండా పక్క రాష్ట్రమైన తమిళనాడు నుండి సుమారు 40 వేల మంది భక్తులు పాల్గొన్ననునట్లు అంచనా వేశారు వీరందరికీ ఇలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# గణేష్ మూర్తికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



కుప్పం సెప్టెంబర్ 23 మనం న్యూస్: ద్రావిడ విశ్వవిద్యాలయ తమిళ శాఖ సహాయ ఆచార్యులు డాక్టర్ %ఆ%. ఎస్ గణేష్ మూర్తికి తమిళనాడులోని విద్యా పరిశోధన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమం మైలాపూర్ చెన్నై లోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవించిన ఇంట్లో ఘనంగా జరిగింది. అవార్డు గ్రహీత గణేష్ మూర్తిని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎం దొరస్వామిమరియు రిజిస్ట్రార్ ఆచార్య వి కిరణ్ కుమార్ వైస్ ఛాన్సలర్ ఛాంబర్ నందు ఘనంగా సత్కరించారు.

# పితృపక్షం అన్నదానంలో పాల్గొన్న తిరుపతి ఎంపీ గురుమూర్తి



తి ం ు చా న వా ం ు యోగిమల్లవరంలోని శ్రీ సాలగ్రామ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం జరిగిన పితృపక్ష అన్నదానం ఏడవ రోజు కార్యక్రమంలో తిరుపతి ఎంపీ గురుమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు 16 రోజుల పాటు నారద పీఠం ఆధ్వర్యంలో పితృపక్షం అన్నదాన%శీ% జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అన్నదానంలో పాల్గొన్న తిరుపతి ఎంపీ గురుమూర్తి ఆలయంలోని ఛాయా ధ్వజ స్థంభం కు మొక్కులు తీర్చుకున్నారు. నైవేద్య సమర్పణ చేశారు. శివుడు విష్ణువు అమ్మవారు మూడు రూపాలు కలిసి ఉన్న గర్భాలయంలోనీ మూలమూర్తికి పూజలు చేశారు. సాలగ్రామ అభిషేకం స్వయంగా నిర్వహించారు. స్వయంగా ఎంపీ పలువురికి అన్నం వడ్డించారు. ఆయన స్వీకరించారు. అంత క్రితం అర్చక స్వాములు వేద ఆశీర్వచనం చేసి, మూలమూర్తి శేషవస్త్రం ఎంపీ కి అందించారు. ఈ కార్యక్రమంలో నారదపీఠం వ్యవస్థాపకులు దినేష్ స్వామితో పాటు పలువురు పాల్గొన్నారు.

# పి ఈ ఎస్ మెడికల్ కాలేజీలో మత్తు పదార్థ రహిత ర్యాలీ కార్యక్రమం




కుప్పం సెప్టెంబర్ 23 మనం న్యూస్: పి ఈ ఎస్ మెడికల్ కాలేజ్ లోని మెడికల్, నర్సింగ్ మరియు అలైడ్ హెల్త్ సైన్సెస్ కోర్సులలోని సుమారు 300 మంది విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది, పి ఈ ఎస్ ఐ ఎం ఎస్ ఆర్ మరియు పి ఈ ఎస్ సి ఓ ఎన్ లోని ఎన్ ఎస్ ఎస్ యూనిట్లతో కలిసి నషా ముక్త్ భారత్ అభియాన్ (మత్తు పదార్థ రహిత భారతదేశం ప్రచారం) పై ఒక ప్రేరణాత్మక ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ, మత్తు పదార్థ వినియోగం మరియు దాని ప్రభావాలపై అవగాహన పెంచడానికి నిర్వహించబడింది. విద్యార్థులు, అధ్యాపకులు మరియు స్థానిక పౌరుల ఉత్సాహభరితమైన పాల్గొనడం ఈ కార్యక్రమానికి విశేష ఆకర్షణ కలిగించింది, మత్తు పదార్థ వ్యసన సమస్యను ఎదుర్కోవడంలో ఒక్కటైన కృషిని చూపింది.ర్యాలీ పి ఈ ఎస్ మెడికల్ కాలేజ్ ప్రాంగణంలో ప్రారంభమై, పట్టణంలోని ప్రధాన ప్రాంతాల గుండా కొనసాగింది. పాల్గొన్నవారు శక్తివంతమైన మత్తు పదార్థ వ్యతిరేక సందేశాలతో బ్యానర్లు, పోస్టర్లు పట్టుకుని మత్తు పదార్థాలను ఎదుర్కొనే విషయంలో యువత నేతృత్వం ఎంత ముఖ్యమో, ఆరోగ్యకరమైన, మత్తు పదార్థ రహిత జీవితాలను ప్రోత్సహించడంలో వారి పాత్రను ప్రదర్శించారు.

ర్యాలీ ముగిసిన తర్వాత, పి ఈ ఎస్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ మరియు డీన్ డా. హెచ్. ఆర్. కృష్ణా రావు పాల్గొన్న వారిని ఉద్దేశించి ప్రసంగించారు. మత్తు పదార్థ వ్యసన సమస్యకు పరిష్కారాలు అందించడంలో ఆరోగ్య సంరక్షణ వృత్తిపరుల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు మత్తు పదార్థ వ్యసనంతో పోరాడడంలో తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రశంసించారు. సమాజాన్ని మత్తు పదార్థ రహితంగా మార్చడానికి సార్వత్రిక సహకారం అవసరమని ఆయన హైలైట్ చేశారు.

ఈ ర్యాలీ, యువతను మత్తు పదార్థాల నుండి రక్షించడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన నషా ముక్త్ భారత్ అభియాన్ లోని భాగం. ఈ కార్యక్రమం మత్తు పదార్థ వినియోగం యొక్క పెరుగుతున్న ప్రమాదాన్ని అడ్డుకోవడానికి నిరంతరం విద్య, సమాజం లో చొరవ తీసుకోవడం మరియు నివారణ చర్యలు తీసుకోవడం అవసరమని ఒక శక్తివంతమైన స్మరణగా నిలిచింది.

ఇలాంటి ర్యాలీలు మరియు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా, పి ఈ ఎస్ మెడికల్ కాలేజ్ విద్యార్థులు ఆరోగ్యకరమైన సమాజాలను ప్రోత్సహించడం మాత్రమే కాకుండా, మత్తు పదార్థ రహిత భారత్ దిశగా గణనీయమైన కృషి చేస్తున్నారు.

# ఎయిడ్స్ మహమ్మారిని తరిమేద్దాం: ఎంపీడీవో అమర్నాథ్

**నిశ్శబ్ద విప్లవాన్ని చేదిద్దాం - కోర్ సంస్థ ప్రతినిధి తులసి**

**వ్యాధి బాధితులను మానవత్వంతో ఆదరిద్దామంటూ తులసి హితోపదేశం**




చిన్నగొట్టిగల్లు సెప్టెంబర్ 23 మనం న్యూస్: సమాజాన్ని పట్టిపీడించే ఎయిడ్స్ మహమ్మారిని ప్రతి ఒక్కరూ అవగాహనతో తరిమేద్దామని ఎంపీడీవో అమర్నాథ్ అన్నారు.సోమవారం ఎర్రవారిపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ అమర్నాథ్ ఆధ్వర్యనా కోర్ సంస్థ ప్రతినిధులు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అమర్నాథ్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి హెచ్ఐవి వైరస్ వల్ల సోకుతుందన్నారు. క్షణకాల ఆవేశానికి గురైన ఎంతో మంది యువతీ యువకులు ఎయిడ్స్ వ్యాధి బారిన పడి తమ జీవితాలను భుగ్గిపాలు చేసుకుంటున్నారని ఆయన తన ఆవేదనను వ్యక్తం చేశారు. విద్యార్థులకు కౌమార దశలోనే వ్యాధుల పట్ల అవగాహన కల్పించేలా పాఠ్య భోధనలు ఉండాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి భాదితులకు ప్రభుత్వం మెరుగైన వైద్య సదుపాయాలతో పాటు, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. కోర్ సంస్థ ప్రతినిధి తులసి మాట్లాడుతూ అసురక్షితమైన లైంగిక విధానాలను విడనాడి, ఈ వ్యాధిగ్రస్తుల రక్తమార్పిడిని,వారికి వాడిన సిరంజిలను వాడకుండా ఇతరులు జాగ్రత్త పడాలన్నారు. హెచ్ ఐ వి బాధితులు క్రమ రహిత జ్వరం తోను, విరేచనాలతోను, బరువు తగ్గడం వంటి లక్షణాలును కలిగి ఉంటారన్నారు. ఎయిడ్స్ వ్యాధి భాదితులు పట్ల ఇతరులు అసహ్య పడకుండా మానవతా దృక్పథంతో వ్యాధిగ్రస్తులను ఆదరించాలని ఆమె మానవత్వాన్ని ప్రదర్శించేలా పలువురికి హితోపదేశం చేశారు. సమాజంలో చాప కింద నీరులా వ్యాపిస్తున్న ఈ నిశ్శబ్ద విప్లవాన్ని ఛేదించడానికి ప్రతి ఒక్కరూ కండోమ్లను తప్పకుండా వాడాలని కోరారు. ఈ కార్యక్రమం లో సంస్థ ప్రతినిధి విజయలక్ష్మి, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంతమంది నన్ను టెమ్ట్ చేసినా... నేను రెచ్చిపోను

**అటు రాష్ట్రం, ఇటు నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధే నా లక్ష్యం**

**నెల్లూరు 52వ డివిజన్‌లో అట్టహాసంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఝ-**

**రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**




నెల్లూరు, మనం న్యూస్ (కార్పోరేషన్): కొంతమంది నన్ను టెమ్ట్ చేయాలని చూస్తున్నారని, అలాంటి వారి మాటలకు నేను రెచ్చిపోనని, ఆ అవసరం కూడా నాకు లేదని, చట్టాలు ఉన్నాయి వాటి పని అవి చేసుకుని పోతాయని సుతిమెత్తగా కొందరికీ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తనదైన శైలీలో హితబోధ చేశారు. నెల్లూరు 52వ డివిజన్ రంగనాయకులపేటలోని రైలువీధి, తదితర ప్రాంతాల్లో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి మంత్రి నారాయణ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని అట్టహాసంగా చేపట్టారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రికి స్థానిక నాయకులు, ప్రజలు పూలవర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. అడుగడుగునా శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. డివిజన్‌లో ఇళ్ల వద్దకు వెళ్లిన మంత్రి ప్రజలకు కరపత్రాలను అందజేసి వారితో ఆప్యాయంగా మాట్లాడారు. సమస్యలేమైనా ఉంటే అక్కడికక్కడే పరిష్కరించేలా కమిషనర్ సూర్యతేజను ఆదేశించారు. ప్రజలతో మాట్లాడుతూ, చిన్నారులను పలకరిస్తూ, పెద్దల యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ... మంత్రి నారాయణ పర్యటన డివిజన్‌లో ఉత్సాహంగా కొనసాగింది.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలన 100 రోజులు పూర్తయిన క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజలకు చేసిన మేలేంటో తెలియజేస్తున్నామని చెప్పారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వపరిపాలన ఉంటుందన్నారు.

అలాంటి వారి మాటలకు నేను రెచ్చిపోను తిరుమల లడ్డు విషయంలో వాడాల్సిన నెయ్యి కాకుండా వేరే వాటిని వినియోగించారని ల్యాబ్‌ల్లో టెస్టులు చేయించి ప్రత్యేకంగా ప్రభుత్వం ద్వారా సిట్ వేయించి విచారణ చేపడుతున్నట్లు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో ఉన్న ప్రజాప్రతినిధులు అసెంబ్లీలో చట్టాలు చేసిన తర్వాత ఇచ్చే జీవోలకు అనుగుణంగా పని చేయాల్సి ఉంటుందని, ఇది ఎవరికైనా వర్తిస్తుందని చెప్పారు. అయితే పిచ్చితుగ్లక్ పాలన చేసిన జగన్ తమకు వ్యతిరేకంగా 13 జీవోలు ఇచ్చిందని, కానీ ఆ విషయమై కోర్టుకు వెళ్లడం తమకు న్యాయం జరిగిందన్నారు. చట్టపరంగా నిర్వహించే ఎవరైనా ఎలాంటి సంస్థలనైనా, ఇన్సిస్టూట్స్‌నైనా నడుపుకోవచ్చని తెలిపారు. గతంలో వారు ఎలా వ్యవహరించినప్పటికీ... ప్రస్తుతం మనం ఎలాంటి కుట్రద్వేషాలు లేకుండా ఉండాలని తానెప్పుడు టీడీపీ శ్రేణులకు సూచిస్తున్నానన్నారు. స్వచ్ఛమైన నెల్లూరును ప్రశాంతంగా అభివృద్ధి చేసి చూపించడమే తన ధ్యేయమని తెలిపారు. ఈ విషయంలో మావాళ్లంతా నాకు వ్యతిరేకమని, సార్ వాళ్లు గతంలో అలా చేశారు, మీరేంటి సార్ ఇలా చెబుతున్నారని అడిగినా... అలాంటి వాటికి తాను దూరంగా ఉండడంతో పాటు ప్రశాంత వాతావరణంలో నెల్లూరును ఉంచుతూ అభివృద్ధిపథంలో నడిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మావాళ్లందరికీ చాలా బోధించానన్నారు. జిల్లాలో ఉన్న ప్రజలందరి బాధ్యత నాపై ఉందని తెలిపారు. కొంతమంది నన్ను టెమ్ట్ చేయాలని చూస్తున్నారని, అలాంటి వారి మాటలకు నేను రెచ్చిపోనని, ఆ అవసరం కూడా నాకు లేదని, చట్టాలు ఉన్నాయి వాటి పని అవి చేసుకుని పోతాయని సుతిమెత్తగా కొందరికీ మంత్రి నారాయణ తనదైన శైలీలో హితబోధ చేశారు.

**సింహపురి ప్రజల రుణం తీర్చుకుంటా**

సింహపురి ప్రజల రుణం తీర్చుకోలేనిదన్నారు. వారి అభీష్టం మేరకు గతంలో తాను పర్యటించని ప్రదేశాల్లో ప్రస్తుతం తిరుగుతూ ప్రజలకు ఏమి కావాలో ఆ పనులను వెంటనే చేయించేలా అధికారులను ఆదేశిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతాల్లో ప్రధానంగా డ్రైనేజీలో సిల్ట్ తీయించమని ప్రజలు కోరడంతో ఆ మేరకు చర్యలు చేపడుతున్నామన్నారు. అసలు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పూర్తయి ఉంటే ఇలాంటి సమస్యలే ఉండవన్నారు. 2014–19 టీడీపీ ప్రభుత్వహయాంలో రూ.550 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి శ్రీకారం చుట్టి దాదాపు 90 శాతం మేర పనులు పూర్తిచేయించామని, కానీ గత ఐదేళ్లలో చెత్తపరిపాలన చేసిన వైసీపీ మిగిలిన 10 శాతం పనులు చేపట్టలేకపోయిందని మండిపడ్డారు. అతిత్వరలో సంగం బ్యారేజి నుంచి స్వచ్ఛమైన తాగునీరు ప్రజల ఇంటి వద్దకు తీసుకునిరావడంతో పాటు నాణ్యతగా అండర్‌గ్రౌండ్‌ను సైతం అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టామని, ఆ మేరకు అర్బన్ అథారిటీ నుంచి రూ.15 కోట్లు, తాగునీటి పథకం కోసం మరో రూ.3 కోట్ల నిధులు చెల్లించామని మంత్రి తెలియజేశారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేయడంతో అభివృద్ధి పనులు చేసేందుకు వీలుకావడం లేదని తెలిపారు. కేంద్రప్రభుత్వ నిధులకే కాకుండా ప్రజలకు సంబంధించిన రూ.36 వందల కోట్ల నిధులను జగన్ వాడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ఉన్న కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పునఃప్రారంభిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం మళ్లీ కేంద్రం నుంచి కూటమి ప్రభుత్వానికి రూ.300 కోట్లు ఇచ్చిందని, ఆ నిధులను పంచాయతీల అభివృద్ధికి ఖర్చు చేస్తే మళ్లీ కేంద్రప్రభుత్వం నిధులు ఇచ్చే అవకాశం ఉందన్నారు. కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా సక్రమంగా ఖర్చు పెట్టలేని దరిద్రపు ప్రభుత్వం వైసీపీ అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మెగా డీఎస్సీ నోటిఫికేషన్, ఏకంగా పెన్షన్ల పెంపు ఓ చరిత్ర అని కొనియాడారు. ఉద్యోగులకు ఒకటవ తేదీనే జీతాలు ఇస్తున్నామని, కానీ జగన్ ప్రభుత్వంలో ఎలా ఎప్పుడు జరగలేదని దుయ్యబట్టారు. అన్నం పెట్టే రైతులు బాగుండాలని రూ.1452 కోట్ల బకాయిలను చెల్లించామని చెప్పారు. పేదోడికి 5 రూపాయలకే అన్నక్యాంటీన్లను కూటమి ప్రభుత్వం వచ్చాక పునఃప్రారంభించామన్నారు. త్వరలో రూరల్ ప్రాంతాల్లో కూడా అన్నక్యాంటీన్ల ప్రారంభం ఉంటుందని చెప్పారు. పిచ్చితుగ్లక్ జగన్ అమలు చేసిన ల్యాండ్‌టైటలింగ్ యాక్ట్‌ను కూమిప్రభుత్వం వచ్చాక రద్దు చేశామన్నారు. విజయవాడలో వచ్చిన వరదలను కేవలం పది రోజుల్లో క్లియర్ చేయించిన ఘనత ఒక్క చంద్రబాబునాయుడుకే చెందుతుందని తెలిపారు. రాష్ట్రంతో పాటు దేశ విదేశాల్లో సీఎం చంద్రబాబు పనితనాన్ని కొనియాడుతున్నారని చెప్పారు. ప్రజల నమ్మకం మేరకు సుపరిపాలన అందించడం ఒక్క చంద్రబాబునాయుడుకే దక్కుతుందని మంత్రి నారాయణ అభివర్ణించారు.


**మా జోలికి వస్తే... మేమేంటో చూపిస్తాం**

అనంతరం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ డాక్టర్ పొంగూరు నారాయణ మంచి మంత్రి అని ప్రజలే చెబుతున్నారన్నారు. నెల్లూరులో పెన్షన్ పంపిణీలో గానీ, డీఎస్సీ విషయంలో గానీ, అన్నక్యాంటీన్లలో, ల్యాండ్‌టైటలింగ్ విషయంలో గానీ మంత్రి నారాయణ మార్క్ ఉందని కొనియాడారు. రాష్ట్రాభివృద్ధిని ఆకాంక్షించేవారిలో మొదటి వ్యక్తి నారా చంద్రబాబు అయితే... రెండవ వ్యక్తి డాక్టర్ పొంగూరు నారాయణ అని కొనియాడారు. గతంలో నెల్లూరులో వరదల సమయంలో, ప్రస్తుతం విజయవాడలో వరదల విషయంలో గానీ మంత్రి నారాయణ కృషి ఎనలేదన్నారు. దేవుడులాంటి నారాయణను విమర్శించేందుకు నోరెలా వస్తుంది అంటూ మాజీ మంత్రి అనీల్‌పై తనదైన శైలీలో విరుచుకుపడ్డాడు. ఎన్నికల తర్వాత ప్రజలను వదిలేసి వెళ్లిపోయిన నువ్వా మాట్లాడేది అంటూ ఘాటుగా ప్రశ్నించారు. ప్రజలు అసహించుకుంటున్న పాలనలో ఉన్న నువ్వా మాట్లాడేది అంటూ వ్యాఖ్యానించారు. చేతగాని అనీల్ లాంటి వారు ఏమీ చేయలేరంటూ, మా జోలికి వస్తే... మేమేంటో చూపిస్తామని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు.

# కన్న తల్లిపై తనయుడు కత్తితో దాడీ

**ఆస్తి తగాదాలే కారణం**

**కేసు దర్యాప్తు చేస్తున్న రూరల్ పోలీసులు**



కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 23:నవ మాసాలు కనిపించిన కన్నతల్లి పై అక్కసు పెంచుకున్న కుమారుడు ఏకంగా మొద్దు కత్తితో దాడి చేసిన సంఘటన కావలి రూరల్ మండలం రామచంద్రాపురం గ్రామంలో చోటు చేసుకుంది. ఆదివారం సాయంత్రం చోటు చేసుకున్న ఈ సంఘటన వివరాలు సేకరించిన ఆధారాలను బట్టి ఇలా ఉన్నాయి. కావలి రూరల్ మండలం, తాళ్లపాలెం పంచాయతీ, రామచంద్రపురం గ్రామానికి చెందిన కోసూరు బాలమ్మ శేషయ్య లకు నలుగురు సంతానం. అందులో ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. తండ్రి శేషయ్య కొంతకాలం క్రితం మృతి చెందాడు. అయితే కోసూరి బాలమ్మ పేరు మీద కొంత ఆస్తి ఉంచుకొని, మిగిలినది కుమారునికి వ్రాసి ఇవ్వడం జరిగిందని బాధితురాలు బాలమ్మ తెలిపారు. అయితే తండ్రి శేషయ్యను కుమారుడు శ్రీనివాసులే చంపేశాడని బాలమ్మ ఆరోపిస్తుంది. అప్పుడు కూడా ఆస్తి తగాదాలే కారణమని బాధితురాలు బాలమ్మ తెలిపింది. అప్పటి నుంచి కుమారుని ఆధీనంలో ఉంటే తనపై దాడికి పాల్పడతాడని భయంతో బాలమ్మ తన కుమార్తె కావలి పట్టణం ముసునూరు వినాయక కాలనీలో ఉండగా ఆమె చెంత తలదాచుకుంటూ ఉంది. అయితే బాలమ్మ తన పేరు మీద ఉన్న పొలాన్ని కౌలుకు ఇవ్వాలని రామచంద్రాపురం గ్రామానికి వెళ్లిన సందర్భంలో, కుమారుడు కోసూరు శ్రీనివాసులు గుర్తించి ఆమెను పొలంలో కలిశారు. తల్లి పేరు మీద ఉన్న పొలాన్ని తనపై వ్రాసి ఇవ్వాలని కుమారుడు శ్రీనివాసులు కోరాడు. దీనికి ఒప్పుకోనక పోవడంతో తల్లి బాలమ్మను కుమారుడు శ్రీనివాసులు ఆమె భార్య శ్రావణి ఇరువురు కలసి కత్తితో దాడి చేశారని బాలమ్మ తెలిపింది. అరుపులు కేకలతో పడి ఉన్న తనను స్థానికంగా పలువురు గుర్తించి కావలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారని తెలిపారు. సమాచారం తెలుసుకున్న కావలి రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న కోసూరు బాలమ్మ స్పృహలోకి వచ్చి మాట్లాడుతూ తనకు తన కుమారునితో ప్రమాదం పొంచి ఉందని తనకు రక్షణ కల్పించాలని అధికారులను కోరుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ రాజేష్ ను సోమవారం వివరణ కోరగా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, కుటుంబ వ్యవహారాలు కనుక తమ ప్రమేయం ఏమీ ఉండదనీ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజుపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి : మాల మహానాడు

చౌడేపల్లి సెప్టెంబర్ 23 మనం న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఫ్లెక్సీని తొలగించిన ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్ డిమాండ్ చేశారు ఈ మేరకు సోమవారం స్థానిక బస్టాండ్ నందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రఘురామ కృష్ణంరాజు ఎమ్మెల్యేగా భారత రాజ్యాంగంపై ప్రమాణ స్వీకారం చేశారన్నారు రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ ఫ్లెక్సీలను దారుణంగా నేలకేసి కొట్టడం ప్రజాస్వామికమన్నారు అలాంటి వ్యక్తిని ఎమ్మెల్యేగా బర్తరఫ్ చేసి ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, మాలమహానాడు మండల అధ్యక్షులు కొత్తపల్లి మణి, ఉపాధ్యాక్షులు కూరపర్తి ఈశ్వర్, రెడ్డి ప్రసాద్, శ్రీరాములు, యూత్ వైస్ ప్రెసిడెంట్ మణి, జెనరల్ సెక్రటరీ నక్క సురేష్ సహాయ కార్యదర్శి రాజశేఖర్, అమినిగుంట వేణు, గడ్డంవారిపల్లి అంజి, ఎల్లకుంట్ల రంజిత్, రెడ్డిబాబు, హరీష్, శ్రీనివాసులు, చెడుగుట్లపల్లి రమేష్ అనిల్, నవీన్ సతీష్ మరియు మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

## కుప్పంలో జిల్లా అటవీ అధికారుల పర్యటన కార్యక్రమం




కుప్పం సెప్టెంబర్ 23 మనం న్యూస్: కుప్పం నియోజకవర్గం సంబంధించి అటవీశాఖాధికారి, చిత్తూరు ఎన్ నాగేశ్వరావు, సి సి ఎఫ్ అనంతపురం మరియు సి. చైత్య కుమార్ రెడ్డి జిల్లా వారు కుప్పం నియోజకవర్గంలోని ననియాల ఎకో టూరిజం, హ్యాంగింగ్ సోలార్ పవర్ లైను, ఎకో పార్కు, ఎలిఫెంట్ క్యాంపు, ననియాల ఫారెస్టు మరియు కనకనాశమ్మ దేవస్థానం ప్రదేశాలను పరిశీలించారు.కుప్పం నియోజకవర్గంలోని ఎకోటూరిజం నుండి తమిళనాడు బార్డరులో ఉన్న కనక నాగమ్మ దేవస్థానం వరకు ఒక టూరిజం ప్యాకీజీ ఉండాలని, దీనికి తగ్గట్టు ప్రపోజల్ త్వరలో ప్రభుత్వంకు నివేదిక ఇస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జయశంకర్, రేంజ్ అఫీసర్ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు

## పలువురు అధికారులు బదిలీ

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం డిప్యూటీ సిటీ ప్లానర్ గా కె. పద్మజాను నియమిస్తూ టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ ఆర్ జె. విద్యు లత ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడున్న డిప్యూటీ సిటీ ప్లానర్ వెంకటరమణ ను బదిలీ చేసి ఆయన స్థానంలో గ్రేటర్ విశాఖ నగర పాలక సంస్థ లో డిప్యూటీ సిటీ ప్లానర్ గా ఉన్న పద్మజాను నెల్లూరు కు నియమించారు. అదేవిధంగా టౌన్ ప్లానింగ్ విభాగం అసిస్టెంట్ సిటీ ప్లానర్ గా పి.వేణు ను మళ్లీ నెల్లూరు కు బదిలీ చేశారు. అదేవిధంగా నెల్లూరు నగరపాలక సంస్థ ఎస్ ఇ గా ఉన్న టి.సంపత్ కుమార్ ను గ్రేటర్ విశాఖ నగర పాలక సంస్థకు ఎస్ ఇ గా బదిలీ చేశారు. విజయవాడ నగరపాలక సంస్థ ఎస్ ఇ గా ఉన్న కె. రామ్మోహన్ రావు ను నెల్లూరు నగర పాలక సంస్థ ఎస్ ఇ గా ప్రభుత్వం బదిలీ చేసింది. తిరుపతి నగరపాలక సంస్థ ఎస్ ఇ గా ఉన్న టి.మోహన్ ను నెల్లూరు పబ్లిక్ హెల్త్ ఎస్ఇ గా బదిలీ చేశారు. అలాగే ఒంగోలు పబ్లిక్ హెల్త్ ఈఈ గా ఉన్న రహమత్ జాని ని నెల్లూరు నగర పాలక సంస్థ ఈఈ గా బదిలీ చేశారు. అలాగే నగరపాలక సంస్థ ఈఈ గా ఉన్న సంజయ్ శ్రీనివాస్ ను ఒంగోలు పబ్లిక్ హెల్త్ ఈఈ గా బదిలీ చేశారు. నెల్లూరు నగరపాలక సంస్థ ఈఈ గా ఉన్న చంద్రయ్య ను ఒంగోలు నగరపాలక సంస్థ ఈఈ గా బదిలీ చేశారు. ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా ఉన్న శేషగిరిరావు, నెల్లూరు నగరపాలక సంస్థ ఈఈ గా బదిలీ చేశారు. అలాగే నుడా కార్యదర్శి గా ఉన్న శ్రీ లక్ష్మీ ని నెల్లూరు నగర పాలక సంస్థ కౌన్సిల్ కార్యదర్శిగా నియమించారు. ఇక్కడ కౌన్సిల్ కార్యదర్శిగా ఉన్న ఫజులుల్లాహ్ ను నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ గా బదిలీ చేశారు. అలాగే నెల్లూరు నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ గా ఉండి జంగారెడ్డిగూడెంలో మున్సిపల్ కమిషనర్ గా ఉన్న నాగిశెట్టి నరేంద్ర కుమార్ ను వెంకటగిరి మున్సిపల్ కమిషనర్ గా బదిలీ చేశారు. అలాగే నెల్లూరు నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ గా ఉన్న నాగేశ్వరావు ను రాజంపేట మున్సిపల్ కమిషనర్ గా నియమించారు.

## పేట పురపాలక సంఘం కమిషనర్ గా ఫజులల్లా



నాయుడుపేట, సెప్టెంబర్ 23, మనం న్యూస్: తిరుపతి జిల్లా నాయుడుపేట పురపాలక సంఘం కమిషనర్ గా ఎస్.కె ఫజులల్లాను సోమవారం ప్రభుత్వం నియమించింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సాధారణ బదిలీల ప్రక్రియ ప్రారంభించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా దశల వారీగా పురపాలక సంఘం కమిషనర్ల బదిలీ ప్రక్రియ చేపట్టింది. ఈ బదిలీల్లో భాగంగా నాయుడుపేట పురపాలక సంఘం కమిషనర్ గా నెల్లూరు నగరపాలక సంస్థలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఎస్.కె ఫజులుల్లా ప్రభుత్వం నియమించింది. ఇప్పటివరకు పురపాలక సంఘం కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం జనార్ధన్ రెడ్డిని మాతృ శాఖకు ప్రభుత్వం బదిలీ చేసింది.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి



కందుకూరు (మనం న్యూస్): చేసిన పనులకు సంబంధించిన బిల్లులను చెల్లించాలని కోరుతూ కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ కు వలేటివారిపాలెం మండల సర్పంచ్ లు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ లు చేసిన పనులకు సంబంధించిన బిల్లులు ఎంపీడీవో పెండింగ్ ఉంచారని ఆమె దృష్టికి తీసుకొని వచ్చారు. మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించి దాదాపుగా రూ 35 లక్షల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వివరించారు. అంతేకాకుండా మిగిలిన పనులను చేయవద్దంటూ ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్ లు చేసే పనులు కూడా అధికారులు చేయనీయకుండా అడ్డుపడుతున్నారని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సబ్ కలెక్టర్ ఫోన్ ద్వారా ఎంపీడీవోని వివరణ అడిగి తెలుసుకున్నారు. నిబంధన మేరకు పనిచేయాలని ఆమె అధికారులకు సూచించారు. నిబంధనలను అనుసరించి పెండింగ్ లో ఉన్న బిల్లులను క్లియర్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం జడ్పిటిసి (ప్రతినిధి), ఎంపీపీ, సర్పంచ్ లు పాల్గొన్నారు.




## మొక్కల సంరక్షణకు ట్రీ గార్డ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయండి

**కమిషనర్ సూర్యతేజ**

నెల్లూరు మనం న్యూస్ (కార్పోరేషన్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలలో భాగంగా నగర వ్యాప్తంగా నాటుతున్న మొక్కల సంరక్షణకు తప్పనిసరిగా ట్రీ గార్డులను వినియోగించాలని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. స్థానిక 20 వ డివిజన్ ఇందిరా నగర్, కావేరి అవెన్యూ ప్రాంతంలో మొక్కలకు నూతనంగా ఏర్పాటు చేసిన ట్రీ గార్డులను కమిషనర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ "ఏక్ పేడ్ మాకే నామ్" అనే ఆశయంతో ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతతో తమ పరిధిలో మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు కృషి చేయాలని సూచించారు. పర్యావరణ హితం కోసం ప్రజలంతా స్వచ్ఛందంగా హరిత విప్లవంలో భాగం కావాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈ చంద్రయ్య, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

## నగర ఇన్చార్జి చంద్రశేఖర్ రెడ్డికి పలు వురు అభినందనలు



నెల్లూరు, మనం న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని కలిసి పలు వురు సోమవారం శుభాకాంక్షలు తెలియజేశారు. వైస్సార్సీపీ పార్టీ 53వ డివిజన్ నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని కలిశారు. వైస్సార్సీపీ పార్టీ 9వ డివిజన్ నాయకులు, దనూజా రెడ్డి, వెంకట రెడ్డి,పిచ్చి రెడ్డి లు చంద్రశేఖర్ రెడ్డి ని కలిశారు. అలాగే వైస్సార్సీపీ విద్యార్థి యూనియన్ నగర అధ్యక్షులు శేష సాయి, ఇతర నాయకులు కలిసి అభినందనలు తెలిపారు.

## పురపాలక శానిటేషన్ సిబ్బందికి ఉచిత వైద్యపరీక్షలు



కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 23:కావలి పురపాలక సంఘంలో ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం భాగంగా శానిటేషన్ వర్కులు మరియు వారి కుటుంబ సభ్యులు అందరికి ఉచిత మెడికల్ క్యాంప్ సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కావలి ప్రభుత్వ హాస్పిటల్ లో నిర్వహించడం జరిగినది. కావలి మున్సిపల్ కమీషనర్ శ్రావణ్ కుమార్ అధ్వర్యంలో జరిగింది. సందర్భంగా ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మావతి, ఆర్.యం.ఓ డాక్టర్ ప్రమీల పర్యవేక్షణలో హాస్పిటల్ వైద్యులు పురపాలక శానిటేషన్ సిబ్బంది, వారి కుటుంభ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షలు చెసి మందులు పంపిణీ చేశారు. సందర్భంగా హాస్పిటల్ కమిటీ సభ్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్, చవల రామకృష్ణ, ఏటూరు శివకుమార్, పొబ్బా సాయి విఠల్, ఆత్మకూరు నాగలక్ష్మి లు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

## వరద బాధితులకు లారీ ఓనర్స్ అసోసియేషన్ 1,01,116/- విరాళం



కందుకూరు (మనం న్యూస్): పట్టణంలోని, ది స్కందపురి లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల కోసం లక్షా వెయ్యి నూట పదహారు రూపాయల విరాళాన్ని అందించారు. లారీ యజమానుల ఆహ్వానం మేరకు, ఆదివారం రాత్రి అసోసియేషన్ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ఆత్మీయ స్వాగతం లభించింది. ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించిన అనంతరం, విరాళాన్ని ఆయనకు అందజేశారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ వరద బాధితుల కోసం ఎంతోమంది ఉదారంగా వస్తువులు, నగదు రూపేణా విరాళాలు అందించి పెద్దమనసు చాటుకున్నారని అన్నారు. వరద తగ్గుముఖం పట్టి సాధారణ పరిస్థితిలు నెలకొనేంతవరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , మంత్రులు, ఎమ్మెల్యేలు అక్కడే ఉండి సహాయక చర్యల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన అసోసియేషన్ ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గుండవరపు పెదశేషయ్య, ప్రెసిడెంట్ కంచర్ల మాధవరావు, సెక్రటరీ మందలపు గోపి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాధ్యతలు స్వీకరణ



నాయుడుపేట, సెప్టెంబర్ 23, మనంన్యూస్: తిరుపతి జిల్లా నాయుడుపేట డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా వై శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా కడప జిల్లా పులివెందులలో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులను నాయుడుపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయుడుపేట డివిజన్ పరిధిలో విద్యుత్ పరమైన విషయాలలో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు చేపడతామన్నారు. ఉద్యోగుల సమన్వయంతో విద్యుత్ పరమైన సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తామన్నారు. ప్రజలందరూ విద్యుత్ పరమైన అంశాలలో సహకరించాలని ఆయన కోరారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులను అధికారులు, సిబ్బంది సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం నెల్లూరు రూరల్ నియోజికవర్గం 20వ డివిజన్ లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వివరించారు.

పేదోళ్ల ఆకలిని తీర్చే అన్నా క్యాంటీన్ ను తిరిగి ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు.

3000 రూపాయల పెన్షన్ ను 4000 రూపాయలు చేసి ఒకటో తేదీ ఇంటింటికి వచ్చి పెన్షన్ ను అందిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.

డివిజన్ లో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేలా చూడాలని సచివాలయ సిబ్బంది కి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తగు సూచనలు చేశారు.

వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన పనులను ప్రజలకు వివరిస్తుంటే ప్రజల నుంచి అనుహ్యమైన స్పందన లభిస్తున్నదని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. పై కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ చేజర్ల మహేష్, క్లస్టర్ ఇంచార్జ్ కంటేసాయి బాబా, డివిజన్ అధ్యక్షుడు దార మల్లి, ఖాదర్ బాషా, రవీంద్ర రెడ్డి, పిచ్చిరెడ్డి, పోతురాజు రవి, దిలీప్ రెడ్డి, గంట డేవిడ్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, నవీన్, బాలసిద్ధయ్య, కృష్ణయ్య, అశోక్, నాథముని, దేవదానం, సాగర్, పోలయ్య , రాంబాబు, కిషోర్, భాస్కర్ నాయుడు, శ్రీనివాసులు, బాబు, శివ, మురళి, రత్నం, సుదర్శన్, హరి, శ్రీకాంత్, విష్ణు, శశి, కవిత, పద్మజ యాదవ్, అల్లం లక్ష్మి , శాంతి, హెపిస్బా, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల పవిత్రత కాపాడడమే లక్ష్యం : మంత్రి ఆనం

**తిరుమల లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై ముఖ్యమంత్రి విచారణకు ఆదేశించారు**

**తిరుమలలో టెండర్ నిబంధనలు తుంగలో తొక్కిన గత ప్రభుత్వ పాలకులు**

**అనుభవం లేని కంపెనీలకు టెండర్లు ఇచ్చారు**

**తిరుమలలో నాణ్యత లేని ఆహారపదార్థల వినియోగం**

**లడ్డు తయారీలో జరిగిన తప్పును మన్నించమని దేవదేవుని వేడుకుంటూ అన్ని ఆలయాల్లో సంప్రోక్షణ, శుద్ధి కార్యక్రమాలు**

**రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



నెల్లూరు/ ఆత్మకూరు, మనం న్యూస్: ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల కలియుగ ప్రత్యక్షద్దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ పవిత్రతను కాపాడడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఆత్మకూరు పట్టణం తూర్పువీధిలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అలఘనాథస్వామి ఆలయ సంప్రోక్షణ పూజా కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఐదురోజులుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలు దెబ్బతిన్నది వాస్తవమని, దీనికి కారణం గత ప్రభుత్వ పాలకులే అన్నారు. తిరుమలలో 2022 నుంచి టెండరు నిబంధనలు మార్చి నిబంధనలను తుంగలో తొక్కి గత ప్రభుత్వ పాలకులు ఇష్టానుసారంగా వ్యవహరించారని మండిపడ్డారు. మూడేళ్ల అనుభవం ఉన్న కంపెనీలకు టెండర్లు ఇవ్వాల్సి ఉన్నా ఆ నిబంధన పక్కన పెట్టి ఏడాదిలోపు ఉన్న కంపెనీలకు టెండర్లు ఇచ్చారన్నారు. భక్తులు పరమ పవిత్రంగా భావించే శ్రీవారి లడ్డు ప్రసాదంలో ఉపయోగించే అన్ని ఆహార పదార్థాలు నాణ్యతలేనివి వినియోగించారన్నారు. రోజుకి టిటిడిలో 15వేల కేజీల నెయ్యిని ఆహారపదార్థాల తయారీకి వాడాల్సి వుందని, వివిధ రాష్ట్రాల్లోని డెయిరీల ద్వారా సుమారు 35500 ఆవుల నుంచి ఒక్కొక్క ఆవు నుంచి రోజుకి సుమారు 10లీటర్ల పాలు వస్తేనే ఈ నెయ్యి తయారవుతుందని మంత్రి చెప్పారు. ఈ లెక్కలను పట్టించుకోకుండా, నిబంధనలు లేకుండా, క్వాలిటీ చెక్ లేకుండా, ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఇష్టానుసారంగా టెండర్లు ఇచ్చారన్నాని గత ప్రభుత్వ పాలకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డు తయారీలో వాడే నెయ్యిలో వివిధ జంతువుల కొవ్వు ఉన్నట్లు ల్యాబ్ రిపోర్టు వచ్చాయని మంత్రి చెప్పారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి విచారణకు ఆదేశించినట్లు, త్వరలోనే నివేదికలు సీఎంకు అందిస్తామని ఆయన చెప్పారు. కిలో 550 రూపాయలు ఉన్న ఆవు నెయ్యిని రూ. 300 కు ఇస్తామంటే ఆ నాణ్యత ప్రమాణాలను చూడకుండానే ప్రసాదంలో వినియోగించారన్నారు. భక్తులను దోపిడీ, మోసం చేయడమే లక్ష్యంగా గత ప్రభుత్వ పాలన కొనసాగిందన్నారు. తిరుమలలో జరిగిన అపచారం నుంచి మన్నించమని భగవంతుని ప్రార్థిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆలయాల్లో మహా సంప్రోక్షణ, ఆలయ శుద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తాను వెంకటగిరి పోలేరమ్మ దర్శించుకుని ఈ ఉపద్రవం నుంచి కాపాడాలని వేడుకున్నట్లు, తిరుమల శ్రీవారిని దర్శించుకుని ఇంకా ఏమైనా తప్పులు జరిగాయా అని అధికారులతో చర్చిస్తామన్నారు. తిరుమల ఆలయ పవిత్రత కాపాడడమే లక్ష్యంగా ప్రక్షాళనకు శ్రీకారం చుట్టినట్లు మంత్రి చెప్పారు.

# ప్రజలు మెచ్చేలా 100 రోజుల పాలన : మంత్రి ఆనం



నెల్లూరు/ ఆత్మకూరు, మనం న్యూస్ : రాష్ట్రంలో అధికారం చేపట్టిన ప్రజా కూటమి ప్రభుత్వం 100రోజుల పాలన ప్రజలు మెచ్చేలా సాగిందని రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణం 22 వార్డు పేరారెడ్డిపల్లిలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ప్రతి ఇంటికి వెళ్లి 100రోజుల ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రతి గడపలోనూ ఇది మంచి ప్రభుత్వం... మనసున్న ప్రభుత్వం అంటూ మంత్రితో ఆయా కుటుంబసభ్యులు మమేకమయ్యారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పరిపాలన పై పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు. "ఇది మంచి ప్రభుత్వం" కరపత్రాలను, స్టిక్కర్లను మంత్రితో కలిసి స్థానిక నాయకులు, అధికారులు ప్రతి ఇంటికి అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి ఆనం మాట్లాడుతూ అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే తాము చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ముందుకొచ్చిన ఏకైక ప్రభుత్వం దేశంలోనే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం మాత్రమేనని మంత్రి అన్నారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ లోని అన్ని వాగ్దానాలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా చెప్పారు. తొలి క్యాబినెట్ మీటింగ్ లోనే నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తూ 16437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. త్వరలోనే పరీక్షలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు. పింఛను మొత్తాన్ని ఒకేసారి రూ.1000 పెంచి... రూ.4వేలు చేయడంతో పాటు, ఎన్డీయే అధికారంలోకి వచ్చిన మొదటి నెలలో ఒక్కొక్కరికీ రూ.7 వేల చొప్పున అందజేశామని, ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేశామని, దేశంలోనే ఇదో తిరుగులేని సంక్షేమ చరిత్రగా మంత్రి పేర్కొన్నారు. ప్రతినెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని, ధాన్యం కొనుగోలు బకాయిలు రూ.1,674.47 కోట్లు చెల్లించి అన్నదాతను ఆదుకున్నామన్నారు. పేదలకు పూటకు రూ.5కే ఆకలి తీర్చే అన్నక్యాంటీన్లను పునఃప్రారంభించామని, ఒక్క ఆత్మకూరులోనే గత నాలుగురోజులుగా సుమారు 2778మంది మూడు పూటలా తృప్తిగా భోజనం చేసినట్లు చెప్పారు. 'ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించామన్నారు. విజయవాడ నగరం వరదల్లో విలవిల్లాడుతున్నప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమించి బాధితులకు అండగా నిలిచారని, నేను కూడా పది రోజులు అక్కడే ఉండి సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నానని, ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఈ విధంగా ప్రజలకు అండగా నిలిచిన ప్రభుత్వాన్ని నేను ఇదివరకు ఎప్పుడూ కూడా చూడలేదన్నారు. 2000 కోట్ల రూపాయల డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులను కూడా గత ప్రభుత్వం పక్కదారి పట్టించింది. అయినా నిధులకు వెనకాడకుండా వరద బాధితులను ఉదారంగా ఆదుకుంటున్నట్లు మంత్రి వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధులత, కమిషనర్ గంగా ప్రసాద్, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, స్థానిక కౌన్సిలర్ శ్రీనివాసులు, నాయకులు రవీంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మెపాడు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



కందుకూరు (మనం న్యూస్): మండలంలోని మోపాడు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ వంద రోజుల్లో సాధించిన ప్రగతిని వివరించారు.నిండు మనసుతో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ప్రజలందరికీ ధన్యవాదాలు. ఎన్నికల ముందు ఇచ్చిన పింఛన్ పెంపుదల, మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఒకటవ తేదీన జీతాలు లాంటి ఎన్నో హామీలను ఈ వంద రోజుల్లోనే అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. చంద్రబాబు పట్టుదలతో రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టారు. అభివృద్ధికి రెక్కలు వచ్చాయి. పంచాయతీల్లో ఇకనుంచి అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యేల వరకు బాధ్యత లేకుండా ప్రవర్తించారు. ఈ ప్రభుత్వంలో ప్రజలకు మేము జవాబుదారీగా ఉండదలుచుకున్నామన్నారు. అధికారులు బాధ్యతగా, మంచి పేరు తెచ్చుకునేలా పనిచేయాలి. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

నియోజకవర్గంలో సీసీ రోడ్ల నిర్మాణానికి 15 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. త్వరలో నిధులు విడుదలవుతాయని చెప్పారు. రైతులందరూ ఈ క్రాప్ చేయించుకోవాలన్నారు. కౌలు రైతులందరూ సర్టిఫికెట్లు తీసుకుంటే, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయినప్పుడు తప్పక సాయం అందుకోవచ్చు. ఆర్ డి ఎస్ ఎస్ స్కీం ద్వారా గ్రామాల్లో విద్యుత్ లైన్లు, స్తంభాలు మార్చుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే సాయాన్ని 1.8 నుంచి 4.3 లక్షలకు పెంచడం జరిగింది. తాగునీటి పథకాలన్నీ పనిచేసేలా చర్యలు తీసుకుని, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. డ్వాక్రా సంఘాలకు 3 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తుండగా, ఇప్పుడు ఆ మొత్తాన్ని పది లక్షలకు పెంచడం జరిగింది. రెవెన్యూ సమస్యలపై త్వరలో జరగబోయే గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరుతున్నాను. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. గర్భిణీలకు సీమంతాలు చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.





కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వర్రావు, తహసిల్దార్ ఇక్బాల్, సర్పంచ్ పరిమళపాల్, నియోజకవర్గ పరిశీలకురాలు కే.కుసుమకుమారి, గ్రామ టిడిపి అధ్యక్షుడు తోకల వెంకటేశ్వర్లు, మండల తెలుగు యువత అధ్యక్షుడు రావుల రవి, నెల్లూరు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు తన్నీరు ఏడుకొండలు, మాజీ ఎంపీటీసీ తన్నీరు శ్రీను, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, గ్రామ టిడిపి నాయకులు బొడపాటి నరసింహం, తోకల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.